بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక Weekly BADAR Qadian Telugu

సంపుటి 4 సంచిక 49

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

05 డిసంబర్ 2019, 07 రబీఉస్సాని 1441, హి.ఖ, 05 ఫతహ్ 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

فَبِمَا رَحۡمَۃٍ مِّنَ اللّٰہِ لِنۡتَ لَھُمۡ ۚ وَلَوۡ کُنۡتَ فَظًّا غَلِیۡظَ الۡقَلۡبِ لَانۡفَضُّوۡا مِنۡ حَوۡلِكَ ۪ فَاعۡفُ عَنۡھُمۡ وَاسۡتَغۡفِرۡ لَھُمۡ وَشَاوِرۡھُمۡ فِی الۡاَمۡرِ ۚ (آل عمران:160)

అల్లాహ్ విశేషానుగ్రహము వలన నీవు వారి పట్ల కనికరము చూపుచున్నావు. నీవు మొరటుగా, కఠినముగా ప్రవర్తించి యుండినచో వారునీ చుట్టు యుండక దూరముగా పోయేవారు. కనుక వారిని క్షమించుము. వారికి క్షమాభిక్ష పెట్టుమని ప్రార్థించుము. విశేషాంశములలో వారిని సంప్రదించుము. (ఆలే ఇమ్రాన్: 160)

**అల్లాహ్ తాలా నా శ్రేయస్సు కోరు దుఆలను, నా మిత్రుల శ్రేయస్సు కోరు దుఆలను తప్పక స్వీకరించుననే విషయం తెలిసి నామనస్సు ఆనందంతో పరువళ్ళు తొక్కుచున్నది.**

**నా మిత్రులు నాకు గుర్తుచేసినను, చేయకున్నను. వారి సమస్యను తెల్పినను తెలుపకున్నను వారి ధార్మిక, ప్రాపంచిక ప్రయోజనాల కొరకు నేను దుఆలు చేస్తూనే ఉంటాను.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

## దుఆ లు ఆమోదింపబడుటకు సూత్రాలు:

నా పట్ల నా కరుణామయుడైన దేవుని ఉజీబు కుల్ల దుఆఇక అను వాగ్ధానం చాలా స్పష్టముగా ఉంది. కాని కుల్ల అనే పదానికి అర్థాన్ని కూడ నేను తెలుసుకున్నాను. అనగా వేటిని ఆలకించనిచో నష్టం వాటిల్లుతుందో. కాని అల్లాహ్ తాలా శిక్షణ, సంస్కరణను కోరుచున్నచోవాటిని తిరస్కరించడమే స్వీకరించడ మవుతుంది. కొన్ని సందర్భాలలో మానవుడు ఒక దుఆలో అపజయం పొందును. దేవుడు నా దుఆను తిరస్కరించాడని భావిస్తాడు. నిజానికి అల్లాహ్ తాలా అతని దుఆను ఆలకిస్తాడు. ఆ ఆలకించడం తిరస్కరణ రూపంలో ఉంటుంది. ఎందుకనగా అతని కొరకు అంతర్గతముగా, బహిర్గతముగా ప్రయోజనం చేకూర్చు ఆంశం దానిని తిరస్కరించుటలోనే ఉంటుంది. మానవుడు భవిష్యజ్ఞాన రహితుడు. దూరదృష్టిని కల్గి ఉండడు. కేవలం బాహ్యదృష్టినే కల్గి ఉంటాడు. అందుకే అతడు అల్లాహ్ తాలాతో ఏదేని దుఆ చేసినప్పుడు, అది అతనికి లాభమును చేకూర్చనిదైనచో దానిని తిరస్కరించినప్పుడు అల్లాహ్ నా దుఆను తిరస్కరించాడని అల్లాహ్‌పై చెడుభావంను ఏర్పర్చుకోకూడదు. అతడు అందరి దుఆలను ఆలకిస్తాడు. ఉద్ఊని అస్తజిబ్‌లకుం (అల్ మోమిన్ :61) అని తెలిపెను. కావున దుఆ చేయువారికి ఆ దుఆను తిరస్కరించడంలోనే లాభము, శ్రేయస్సుకరం ఉండడం గోప్యమైన అంశం.

దుఆల సూత్రాలు ఇవి: అల్లాహ్ తాలా దుఆలను స్వీకరించుటలో మన కోరికలకు, మన అంచనాలకు లోబడి ఉండదు. చూడండి! పిల్లలు తల్లులకు ఎంతటి ప్రియమైనవారో, వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదని ప్రతి తల్లి చూస్తుంది. కాని పిల్లవాడు మూర్ఖముగా వ్యవహరిస్తూ, రోదిస్తూ ఒక పదునైన కత్తిని అడిగినచో లేదా మండుచున్న మంటను చూసి దాని నిప్పు రవ్వలు కావాలని పట్టుబట్టినచో, స్వచ్ఛమైన ప్రేమానురాగాలు, నిజమైన హృదయ ఆవేధన ఉన్నటు వంటి ఆ తల్లి, తన బాలుడికి ఆ నిప్పు రవ్వనిచ్చి చేతులు కాల్చుకోవడంను లేదా పదునైన కత్తినిచ్చి చేతులు కోసుకుటకు అనుకూలించునా? అలా ఎన్నడు కాదు. ఈ సూత్ర ప్రాయముగానే దుఆల సూత్ర ప్రాయమును అర్థం చేసుకోవచ్చును. ఈ విషయంలో నేను కూడ ఒక అనుభవంను కల్గియున్నాను. చేయబడిన దుఆలో ఏదేని నష్టమున్నచో ఆ దుఆ ఏ మాత్రం ఆమోదించబడదు. మన పరిజ్ఞానం నమ్మకమైనది, సరైనదని కాదనే విషయం అందరికి అర్థమవుతుంది. ఎన్నో కార్యములను మనం ఎంతో శుభప్రదమైనవి, లాభధాయకమైనవి అని ప్రారంభిస్తుంటాము. మన ఆలోచన దృష్టా అవి లాభాలను చేకూర్చునని భావిస్తుంటాము. కాని చివరికి అవి బాధాకరముగా, చేదు జ్ఞాపకాలుగా మనలను వెంటాడుతాయి. మొత్తానికి మానవుడు కోరుకున్న వన్ని సరైనవే అని ఖచ్చితముగా చెప్పలేము. ఎందుకనగా మానవుడు మరిచిపోవు, విస్మరించు గుణాల సంకలం స్వభావికుడు. అందుకోసమే ఇలా జరుగుతుంటాయి, జరుగాలి కూడ. ఎందుకనగా వాటిలో కూడ నష్టాన్ని కల్గించునవి ఉండును. ఒకవేళ వాటిని కూడ అల్లాహ్ తాలా ఆమోదించినచో ఇట్టి అల్లాహ్ కరుణాప్రపూర్ణ స్థాయికి వ్యతిరేకమవును. అల్లాహ్ తాలా తన దాసుల దుఆలను ఆలకిస్తాడు, వాటిని ఆమోదిస్తాడు అనునది నిజమైన, ఖచ్చితమైన విషయం. కాని అన్ని కోరికలను, ఆకాంక్షలను కాదు. ఎందుకనగా మానవుడు మనోవాత్సల్యం వలన అంతిమ ఫలితము, అనార్థాలను అంచనా వేయలేడు. కేవలం దుఆ చేస్తుంటాడు. కాని అల్లాహ్ తాలా మాత్రం నిజమైన శ్రేయస్సు కోరువాడు కావున ఆ దుఆను స్వీకరించినచో అతని దాసునికి కలుగునట్టి అనార్థాలను, నష్టాలను, దుష్ఫలితాలను దృష్టియందుంచు కొని దానిని తిరస్కరిస్తాడు. ఈ తిరస్కరించబడిన దుఆయే అతని కొరకు ఆమోదించబడిన దుఆ అవుతుంది. కావున మానవున్ని ప్రమాదాలు, బాధల నుండి దూరంగా ఉంచునట్టి దుఆలనే అల్లాహ్ తాలా ఆమోదిస్తాడు. కాని నష్టాన్ని కల్గించు దుఆలను మాత్రం తిరస్కరించే ఆమోదిస్తాడు. ఉజీబు కుల్ల దుఆఇక అనే దైవవాణి పదే పదే అవతరించింది. ఇతర పదాలలో దీని అర్థంను తెలుపదలచినచో ఈ విధముగా అర్థం వచ్చును. నీ భవితకు ప్రయోజనం చేకూర్చు, లాభదాయకం కల్గించు నీ ప్రతి దుఆ ఆమోదించబడును. ఈ భావాన్ని నేను నా మనస్సులో కల్గినప్పుడు నా ఆత్మ ఎంతో సంతృప్తితో పరవశించి పోతుంది. ఈ దైవవాణి నాపై మొట్టమొదటి సారిగా అవతరించి సుమారుగా 25 నుండి 30 సంవత్సరాలు అవుతుంది. కావున అల్లాహ్ తాలా నా శ్రేయస్సు కోరు దుఆలను, నా మిత్రుల శ్రేయస్సు కోరు దుఆలను తప్పక స్వీకరించుననే విషయం తెలిసి నామనస్సు ఆనందంతో పరువళ్ళు తొక్కుచున్నది. కావున ఈ విషయంలో లోభితనంను చూపకూడదనే ఆలోచన నాలో కల్గినది. ఎందుకనగా ఇదొక దైవానుగ్రహము. అల్లాహ్ తాలా నిష్టాపరుల విశిష్టతలను గూర్చితెల్పుచూ వ మిమ్మా రజక్‌నా హుం యున్ఫికూన్ (బఖ్రహ్:4) అని తెలిపెను. కావున నేను నా మిత్రుల కొరకు ఒక విధానాన్ని అనుసరిస్తున్నాను. అదేమనగా వారు నాకు గుర్తుచేసిన చేయకున్నను. వారి సమస్యను తెల్పినను తెలుపకున్నను వారి ధార్మిక, ప్రాపంచిక ప్రయోజనాల కొరకు నేను దుఆలు చేస్తూనే ఉంటాను. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 90-92).

## 126వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 126వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

మరో కథను వినిపించడానికి ముందు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తమ బాల్యపు ఒక ఘటనను తెలిపిరి: మేము బాల్యంలో ఒక కథను వినేవారము, ఆ కథను విని మేము నవ్వుకునేవారము, వాస్తవానికి అది నవ్వడంకు బదులు రోదించుటకు తయారుచేయడమైనది. ఆ కథలో నేటి ముసల్మానుల దీనస్థితిని పేర్కొనడం జరిగినది. కాని ఆ కథను తయారు చేసిన వారు కేవలం సూచన ప్రాయంగానే ముసల్మానుల దీనస్థితిని తెలుపడమైనది. తద్వారా మౌల్వీలు అతనిని వెంబడించకూడదని ఆ వ్యక్తి తలిచెను. ( ఒకవేళ ఏవరైన అహ్మది కూడ ఈ విధముగా ప్రవర్తించుచున్నచో వారు సంస్కరించు కొనవలెను) ఆ కథ ఏమిటనగా ఒక పని మనిషి సహేరి సమయంలో క్రమం తప్పకుండ నిద్ర లేచేది. కాని ఉపవాసం మాత్రం ఉండేది కాదు. బహుశా తమకు పనిలో సహాకరించుటకు నిద్రలేచుచున్నదని యజమానురాలు భావించినది. కాని ఆమే ఉపవాసం ఉండడం లేనందున అనవసరంగా ఆమేను ఎందుకు ఇబ్బందికి గురి చేయాలి, ఆ సమయపు పనిని నేనే స్వయంగా చేసుకొందునని ఆలోచించినది. కావున రెండు మూడు రోజుల తరువాత యజమానురాలు ఆ పని మనిషితో అమ్మాయి సహేరి సమయంలో నీవు మేల్కొవలసిన అవసరం లేదు. ఆ సమయపు పనిని మేమే స్వయంగా చేసుకొందుము, నీవు ఆ సమయంలో కష్టపడకుము అని తెలుపెను. ఈ విషయం వినిన వెంటనే ఆ పని మనిషి చాలా ఆశ్చర్యముతో తన యజమానిరాలు వైపు చూస్తు మీరు నాతో ఏమి అంటున్నారు. ఓ యజమానురాలా! నేను నమాజ్ చేయడంలేదు. ఉపవాసం ఉండడం లేదు. ఒకవేళ కనీసం నేను సహేరి కూడ భుజించనిచో నేను మార్గ భ్రష్టురాలిని అవుతానని చెప్పెను. వాస్తవానికి ముసల్మానుల దీనస్థితిని ఈ విధముగా చూపడం జరిగినది. ( లేదా ఇది నమాజ్ చేయనివారి దీనస్థితిని తలపించును) హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: ఇతర పదాలలో ముసల్మానులను అబ్బాయిలు మీకు జుమతుల్ విదాతో ఏమి ప్రయేజనం, ఎందుకు మీపై భారంను వేసుకొనుచున్నారు, మిగిలిన జుమా నమాజులు చదువరు కావున ఈ జుమతుల్ విదా చదవకండిరా! అని అదేశించినచో, వారు ఆశ్చర్యముతో మీ ముఖములను చూస్తు ఇట్లనెదరు. సోదరా! మీరు ఏమి అంటున్నారు. ప్రతి రోజు నమాజుల కొరకు నేను మస్జద్‌కు రావడం లేదు, ఉపవాసములు ఉండడం లేదు, ఒకవేళ జుమతుల్ విదా కూడ నేను చదువనిచో నేను మార్గభ్రష్టున్ని కాగలను. కావున కేవలం ఒక సమయపు నమాజ్ కొరకు మస్జిద్‌కు విచ్చెసి భాధ్యతలన్నియు పూర్తి అయినాయి అనుకోవడం కూడ వినోధ భరితమైన చర్యయే అగును,

( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 23, పుట 438-439)

కావున ఏవరైతే నమాజ్‌లు క్రమంగా సలుపుటకు శ్రద్దను కనబర్చరో వారందరు ఈ కోవకే చెందిన వారగుదురు. ఐదు పర్యాయములు నమాజ్ సలుపుట ప్రతి యువ, వివేకం కల్గిన ముసల్మానులపై విధిగావించ బడినది. పురుషులు మస్జిద్‌లో సామూహికంగా సలుపుటకు ఆదేశం గలదు. అందుకొరకు సదుపాయములు ఏర్పాటు చేసుకొనవలెను. అలా కానిచో మీరు వివేకులు కాదని ఒప్పుకొండి, లేదా మేము అవివేకులమని చెప్పుకోవడం మంచిది. ఈ రెండూ కాని పక్షములో సామూహిక ప్రార్ధనల కొరకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి.

మరొక కథనమును తెలుపుచు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మేము స్వయముగా విన్నాము. ( వారి రచనలలో కూడ ఇది కలదు) ఒక రాజు లేదా ఒక అధికారి ఎక్కడికైనా వెళ్ళినప్పుడు అతని రక్షకుడు కూడ వెంట వెళ్ళును. వారివెంట యున్న వారికి లోనికి వెళ్ళుటకు అనుమతి తీసుకోవలసిన అవసరముండదు. నేడు కూడ చూడుము. మంత్రులు, ఇతరులు వస్తుంటారు. వారి ప్రోటోకాల్ అధికారులు లేదా రక్షకులు కూడ వారితో వెళ్ళుచు ఉంటారు. వారు కూడ వెంట వచ్చువారి కొరకు అనుమతి తీసుకోరు. ఉదాహారణకు ఒకవేళ వైస్రాయి గవర్నర్లను ఆహ్వానించినచో ( ఆ కాలంలో భారతదేశము మరియు పాకిస్తాన్ కలిసి ఉన్న సమయంలో ఆంగ్లేయులు అధికారంలో ఉండగా వైస్రాయి అనే అధికారి ఉండేవాడు) గవర్నర్ల రక్షకులు, మరియు వారి ఉద్యోగులందరు ఏలాంటి ఆహ్వానం లేకున్నను ఆ పార్టిలో పాల్గొందురు. అదేవిధముగా మీ స్థాయి ఎంత చిన్నదైనను, మీరు దేవదూతలతో సంబంధములు ఏర్పరచుకొన్నచో వారెక్కడికి పోయినను మీరక్కడికి పోవుదురు. (అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పడినచో అతని దేవదూతలతో సంబంధము ఏర్పడును.) మీరు వారి రక్షకులలో, సేవకులలో చేరుదురు. వారు ప్రజల హృదయములు, మేదస్సులలో ప్రవేశించినచో మీరు ప్రవేశింతురు. అల్లాహ్ తఆలా మీ కొరకు ఏర్పరచిన ఈ గొప్ప శక్తిని అర్ధము చేసుకొనుము. మీ ఆధ్యాత్మిక శక్తితో ఇది ముడిపడియున్నది. దానిని ధృఢపరచుటకు మీరు దేవదూతలతో అధిక సంబంధములు ఏర్పరచుకొనుము. తద్వారా మీరు ప్రజల హృదయముల వరకు చేరుదురు. ఒకవేళ మీరు ప్రజల హృదయముల వరకు చేరినచో ముసుగులన్ని దూరమగును. అల్లాహ్ తఆలా కాంతి ఎక్కడెక్కడికి చేరునో అక్కడక్కడికి మీరు కూడ చేరెదరు.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) జల్సాలో పాల్గొనుటకు వచ్చిన వారితో ఇలా ఉపదేశించిరి: మీరు మీ భాధ్యతలను గుర్తించుకోండి, ఏ ఉత్సాహంతో మీరు ఇక్కడికి చేరుకున్నారో అదే ఉత్సాహంతో మీ భాధ్యతను నెరవేర్చుటకు ప్రయత్నించుము. మల్లయుద్ధము తిలకించుటకు వచ్చినవారి వలె మీరు వచ్చినట్లు కాకుండ అల్లాహ్ తాలాతో సంబంధమును ఏర్పర్చుకొనుము. అల్లాహ్ తాలాతో సంబంధము ఏర్పర్చుకొన్నచో అతని దూతలతో సంబంధమును ఏర్పడును. ప్రజల మేదస్సులో ఆధ్యాత్మికత తన ప్రభావంను చూపినప్పుడు మీ కార్యములు కూడ దైవదూతలు చేస్తూ ఉంటాయి. ఎక్కడి వరకు అవి చేరునో అక్కడి వరకు మీ పేరును వ్యాపింపజేయును. ఎందుకనగా మీ సంకల్పం పవిత్రమైనది. మీ ఆధ్యాత్మికత వృద్ధి చెందుచున్నది. మీరు అల్లాహ్ కొరకు పనులు చేయుచున్నారు.

( సేకరణ: అల్ ఫజల్ జనవరి9, 1955 పుట 3, సంపుటి 9/44 సంచిక 8)

కావున ఈ ప్రాథిమిక సూత్రాలను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. జల్సా లేదా ఇజ్తిమా సందర్భమున ఒక్క చోటకు చేరినప్పుడు, ఆధ్యాత్మికత ప్రగతి కొరకు సమావేశమైనప్పుడు దానిని పొందుటకు కృషి చేయవలెను. తమ సమావేశములను తాత్కాలిక ఆధ్యాత్మిక సమావేశములుగా మార్చకుము. ఆధ్యాత్మిక ప్రభావములు శాశ్వతముగా ఉండునట్లు చూసుకొనుము. తద్వారా దేవదూతలు కూడ మనకు సహకరించు వారగుదురు. మనము ఏచోటనైన ఏదేని కార్యము కొరకు ప్రయత్నించినచో అచట దేవదూతలు ప్రవేశించి తమ ప్రభావంను చూపించుచు మన ప్రయత్నములకు సత్ఫలితాలు చేకూర్చేవి కావలెయును. (10వ పేజిలో చదువుము)

**ఖాదియాన్ వార్షిక బహిరంగ సభను గూర్చిన ముఖ్య ప్రకటణ:-**

డిసంబర్‌లో నిర్వహించబడుచున్న వార్షిక బహిరంగ సభ ఖాదియాన్‌ను గూర్చి బదర్ వార పత్రికలో 125వ వార్షిక బహిరంగ సభ అని ప్రకటిస్తూ రావడం జరిగింది. ఈ చారిత్రాత్మకమైన సభతో పాటు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుటకు అనుమతినిచ్చిరి. ఈ కార్యక్రమాలను గూర్చి ముందుగానే సంబంధిత జమాఅత్‌లకు సర్కులర్ ద్వారా సమాచారంను కూడ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగముగానే " తారీఖే అహ్మదియ్యత్ ఖాదియాన్" శాఖ వారు కొన్ని పరిశోధనలు, పరిశీలనలు జరిపిన పిదప సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిదిలో 2019లో నిర్వహించబడే వార్షిక బహిరంగ సభ 125వ సభ కాదు, 126వ సభ అవుతుందని విన్నవించుకోగా,

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇందుకు అనుమతినవ్వడం జరిగింది. పైగా నిర్దేశించబడిన కార్యక్రమాలను కూడ కొనసాగించ వచ్చునని అనుమతినిచ్చిరి. కావున పాఠకులు ఈ విషయాన్ని గ్రహించగలరు. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

# జుమా ప్రసంగము

గత కొన్ని రోజులుగా నేను యూరప్‌లోని పలు దేశాలలో పర్యటించాను. ఈ పర్యటనలో భాగంగా హాలేండ్ మరియు ఫ్రాన్స్ దేశాల జల్సా సాలానలు కూడ నిర్వహించడం జరిగింది. అదే విధముగా మస్జిద్‌ల ప్రారంభోత్సము, ఇతరులతో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో కూడ పాల్గొనడం జరిగింది. ఫ్రాన్స్‌లోని యునెస్కోలోని భవనములో ఒక వేడుక జరిగింది. ఈ వేడుకను అక్కడి నిర్వహాకుల అనుమతి మరియు వారి పిలుపు మేరకు నిర్వహించడం జరిగింది.

ఇంతటి చక్కటి ఇస్లాం దృశ్యాన్ని ప్రపంచానికి తెలియకుండా చేయడం చాలా విచారకరం. మీ జమాఅత్ సభ్యులు చాలా కష్టపడువారు, ఆతిథ్యస్వభావికులు, ఈ మస్జిద్‌ను నేను మొదటి సారిగా ఈ రోజే చూస్తున్నాను. ఇకపై కూడ నేను తరుచుగా మీ మస్జిద్‌కు రావడానికి ప్రయత్నించెదను. ఎందుకనగా మీ మస్జిద్‌లో నాకు చాలా మనశ్శాంతి లభిస్తుంది.

మరొక క్రైస్తవ మిత్రులు జోకెబ్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు: "ఇలాంటి కార్యక్రమాలు ప్రపంచానికి చాలా అవసరం. మీ ఖలీఫా గారు వివిధ జాతులు, మతాల మధ్య ఉన్నటు వంటి దూరాలను తగ్గిస్తున్నారు." వారే మనకు ఇలా నచ్చజెప్పిరి. " ఉగ్రవాదులకు కేవలం రాజకీయ లక్ష్యాలే గలవు. ధర్మము ఒక రక్షణ కవచం. ధర్మానికి భయపడ్‌కూడదు. ఖలీఫా గారు పదే పదే స్వేచ్ఛ స్వతంత్రములను గూర్చి ప్రస్తావించారు. ఈ విషయం ఫ్రాన్స్ ప్రజలకు ఆశ్చర్యమును కల్గిస్తుంది. ఫ్రాన్స్ ప్రజలలో ఇస్లాంను గూర్చి మరొక అభిప్రాయము గలదు. "

మాప్రాంతములో టిబెట్‌కు చెందిన కొందరు బౌద్ధ మతస్థులు యురోపియన్ క్షేత్రాలు గలవు. నేను మతాల పట్ల అవగాహనను కల్గియున్నాను. క్రైస్తవం, యూదత్వం, జోడు క్రైస్తవం, బౌద్ధ మతస్థులు చేయు సేవాకార్యక్రమాలను గూర్చిన అవగాహన కూడ నాకు గలదు. కాని ఈ రోజు నేను విన్నటువంటి ప్రసంగానికి చాలా ప్రభావితుడినయ్యాను. ఎందుకనగా మీరు ఉచ్చరించిన పదాలు, మీ దూరదృష్టి మరియు మీ నినాదం " అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" ఇవన్నియు ఇస్లాం యొక్క అందమైన రూపాన్ని కన్నుల ముందు కదిలించాయి.

శాంతిని స్థాపించుటకు ఇతరులపట్ల గౌరవ మర్యాధలను పాటించాలని ప్రసంగంలో చెప్పడం చాలా గొప్ప విషయం. ఇస్లాంలో అనేక వర్గాలు ఉన్నాయనే విషయం నాకు తెలుసు కాని, ఇంతటి శాంతియుత వర్గమైన మీ జమాఅత్‌ను గూర్చి నాకు ఇప్పటి వరకు తెలియదు.

'అందరికి ఏకాభిప్రాయమును కల్పించు అంశంపై మనమందరం ఏకం కావలెను. తద్వారా వివిధ ధర్మాల మధ్య పరస్పర ఐక్యత ఏర్పడి, అంతర్జాతీయ శాంతి స్థాపనకు బీజం పడుతుంది అని ఖలీఫాగారు తమ ప్రసంగంలో తెలిపారు. వారు తెల్పిన ఈ విధానం, కార్యాచరణను నేటి కాలపు పరిస్థితులలో తప్పక ఆచరించవలెను. ప్రపంచానికి ప్రస్తుతం ఈ విధానమే ప్రపంచానికి కావాలి.

ఇలాంటి కార్యక్రమాన్ని నేను జీవితంలో ఎన్నడు చూడలేదు. ముసల్మానులు నిర్వహించిన ఇలాంటి ఏ కార్యక్రమములో నేను పాల్గొనలేదు. ఆయా కార్యక్రమములో నెలకొన్న ఐక్యత వాతవరణం వలన ఇంతటి ప్రశాంతతను, సంపూర్ణ ఆధారాలతో ప్రసంగించిన ప్రసంగాలను ఎక్కడ చవిచూడలేదు. బాహ్యా సాంప్రదాయాలు, సాంస్కృతులు, సమాజిక అభివృద్ధిలో దాగివున్న విభేధాలను ఒకరి కన్నులు చూస్తున్నాయని తెలుసుకొని నేను చాలా ఆనందిస్తున్నాను.

ఈ కార్యక్రమానికి రావడంను నేను చాలా అదృష్టముగా భావిస్తున్నాను. నాలో ఉన్నటువంటి అనేక భయాందోళనలు దూరమైయ్యాయి. మతసామరస్యంను గూర్చి ఖలీఫా గారు తెల్పిన విషయాలను అన్ని మతాల వారు పాటించుటకు తప్పకుండా ప్రయత్నించాలి.

అల్లాహ్ తాలా వారి హృదయాలను ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను అర్థం చేసుకొనుటకు తెరుచుగాకా!, ఇస్లాంను స్వీకరించి స్వచ్ఛమైన ఏకేశ్వర వాదంను అనుసరిస్తూ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రిందికి చేర్చువారిగా చేయును గాకా!, ఇదే వారి నిజమైన జీవితానికి పునాది. అంతేగాని వారు ఈ ప్రాపంచిక జీవన అభివృద్ధియే సర్వముగా భావిస్తున్న దానికి ఎలాంటి పూచికత్తులేదు.

నమాజ్‌ల తరువాత నేను మౌల్వీ మహ్మూద్ అహ్మద్ ముబల్లిఘ్ సిల్‌సిలా పాల్‌ఘాట్, కెరళ ఇండియా గారి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను. వీరు 54 సంవత్సరాల వయస్సులో అక్టోబర్ 15న పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 01 నవంబర్ 2019 ( 01 నభువ్వత్ 1398 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్ , ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత కొన్ని రోజులుగా నేను యూరప్‌లోని పలు దేశాలలో పర్యటించాను. ఈ పర్యటనలో భాగంగా హాలేండ్ మరియు ఫ్రాన్స్ దేశాల జల్సా సాలానలు కూడ నిర్వహించడం జరిగింది. అదే విధముగా మస్జిద్‌ల ప్రారంభోత్సము, ఇతరులతో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో కూడ పాల్గొనడం జరిగింది. ఫ్రాన్స్‌లోని యునెస్కోలోని భవనములో ఒక వేడుక జరిగింది. ఈ వేడుకను అక్కడి నిర్వహాకుల అనుమతి మరియు వారి పిలుపు మేరకు నిర్వహించడం జరిగింది. ఆ వేడుకలో ఇస్లామీయ బోధనలను గూర్చి, విజ్ఞాన శాస్త్ర అభివృద్ధిలో ముస్లిముల పాత్రను గూర్చి తెలియజేయు అవకాశము లభించినది. యునెస్కో అంతర్జాతీయ న్యాయస్థానమునకు చెందిన ఒక శాఖ. ఈ శాఖను విద్య, విజ్ఞాన, సాంస్కృతిక కార్యక్రమాలను విస్తరింప జేయుట కొరకు ఏర్పాటు చేయడమైనది. ఈ శాఖ మీడియా స్వతంత్రత, పేదరిక నిర్మూలన, వారసత్వ హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై కూడ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. మొత్తానికి వారే చేపట్టే కార్యక్రమాలను ఆధారము చేసుకొని అందుకు సంబంధించిన ఇస్లామీయ బోధనలు, గతంలో ఈ అంశాలపై ముసల్మానులు అందించిన సేవలు, ముసల్మానుల భాగస్వామ్యము, జమాఅత్ అహ్మదియ్య వ్యవహారి శైలిని వారికి తెలియపర్చడం జరిగింది. అదే విధముగా జర్మనీ రాజధాని అయిన బర్లిన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వచ్చేసిన రాజకీయ నాయకులు, విద్యావేత్తల ముందు ఇస్లాం బోధలను ప్రస్తావించుతూ, అదే విధముగా యూరప్ ప్రజలలో ప్రత్యేకముగా జర్మనీ మరియు దాని అనుబంధ దేశాలలో ఇస్లాంను గూర్చి ఉన్నటు వంటి చెడు ఆలోచనలను, అభిప్రాయాలను అనగా, ఇస్లాం ధర్మము యూరప్ సాంప్రదాయాలకు, సహజీవన విధానాలకు అనుగుణముగా లేదు, అందుకొరకే ఇస్లాం ఈ దేశాలలో వ్యాపించకూడదు, వ్యాపించనివ్వ కూడదు, పైగా యూరప్‌కు ఇస్లాంతో చాలా ప్రమాధకరం వంటి వాటిని దూరం చేయుటకు అందుకు అనుగుణముగా ఇస్లాం బోధనల ను ప్రస్తావించడం జరిగింది. ఆ కార్యక్రమములో కొందరు విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, వివిధ ప్రత్యేక విభాగాలకు చెందిన అధికారులు కూడ పాల్గొన్నారు. ఫలితముగా వారికి ఇస్లాం పట్ల ఉన్న భయాందోళనలు దూరమ య్యాయి. ఆపై వారు ఈ విషయాన్ని వెల్లడించారు కూడ. అదే విధముగా అక్కడ ఏర్పాటు చేసిన ఇతర కార్యక్రమాలలో కూడ ఇస్లాంను

పరిచయం చేస్తూ, ఇస్లాంబోధనలను తెలియజేయు అవకాశంను అల్లాహ్ తాలా కల్పించెను. అల్ హందులిల్లాహ్. అన్ని చోట్ల అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని తిలకించు భాగ్యము లభించినది. ఇప్పుడు నేను వివిధ కార్యక్రమాలలో ముస్లిమే తరులు వ్యక్తపర్చిన అభిప్రాయాలలో నుండి కొన్నింటిని మీ ముందు ప్రస్తావించెదను.

హాలేండ్‌లో జల్సా రెండవ రోజున డచ్ అతిథులను ఉద్దేశించి ప్రసంగించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమములో 125 మంది డచ్ అతిథులు పాల్గొన్నారు. ప్రస్థుతం మన కేంద్రమైన నన్‌స్పీట్ యొక్క మేయరు గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్తపర్చినారు. “ కొన్ని సంవత్సరాల క్రితం నేను ఇక్కడికి అనగా జల్సా సాలాన కార్యక్రమాలలో పాల్గొనుటకు రావాడినికి ఏ మాత్రం ఇష్టపడేవాడిని కాను. కాని సమయం గడుస్తున్న కొద్ది పరిచయాలు మేరుగుపడ్డాయి.” నేను వారి కార్యాలయమునకు వెళ్ళినప్పుడు నన్ను స్వాగతించుటకు వీరు కూడ అక్కడి వచ్చారు. “ గతంలో కూడ నేను అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ప్రసంగాలను విన్నాను. ఇప్పుడు మరల వింటున్నాను. వారి ప్రసంగాలను విన్న తరువాత నేను చాలా ప్రభావితుడినైయ్యాను. ఎందుకనగా వారితో మాకు ఎన్నో సంవత్సరాలుగా సత్సంబంధాలు ఉన్న భావాలు మాలో కలిగాయి. మీరు అనగా జర్మని అహ్మదీయులు మా సమాజంలో ఒక భాగస్వాములుగా నిలిచారు. ఈ జల్సాలో పాల్గొనడం వలన మా అనుబంధం మరింత పటిష్టమైంది.”

అదే విధముగా రోటర్ డమ్ అనే మరొక నగరం గలదు. ఆ నగరం నుండి జల్సాలో పాల్గొనుటకు వచ్చిన మరొక అతిథుడు హర్‌మన్ మీటర్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్తపర్చారు. “జల్సాలో పాల్గొనడానికి ముందు ఈ జల్సాలో చాలా మంది ముసల్మానులు ఏకమవు చున్నారు. అక్కడ ఏమి జరుగుతుందో, ఏమిటో? అని భయపడ్డాను. కాని జల్సాలో పాల్గొన్న తరువాత శాంతి పూర్వక ప్రసంగాలను విని నాకు చాలా ఆశ్చర్యమేసింది. అన్నింటికన్న ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఖలీఫా గారు ఎంతో ధైర్యముగా అన్ని విషయాలను ప్రసంగించారు. సాధారణముగా పోప్‌లు శాంతి సామరస్యములను గూర్చి ప్రసంగిస్తుంటారు. (వారు ఒక అహ్మదీయ మిత్రునితో సంభాషిస్తూ) మీ ఖలీఫా గారు అగ్రరాజ్య నేతల నుద్ధేశించి ప్రసంగి ంచడం విశేషం. ”

మరల డచ్ నుండి జల్సాలో పాల్గొన్న ఒక జంట తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్తపర్చినారు. “ జల్సా వాతవరణం చాలా విచిత్రముగా ఉన్నది. అందరు సంతోషంగా ఉన్నారు. చూపరులకు స్వర్గముల గోచరిస్తుంది.” మరల వారు నా ప్రసంగంను గూర్చి తెల్పుచూ “ మాపైన ఖలీఫా గారి ప్రసంగం చాలా ప్రభావంను చూపింది. అనువాదికులు కూడ చాలా మంచిగా అనువాదం చేశారు.” అనువాదం కూడ చాలా బాగా చేశారు. వారు ఏవిధముగా అనువాదం చేస్తున్నారనేది అనువాదికులపై ఆధారపడి ఉంటుంది. కావున వివిధ దేశాలలో ఉన్నటువంటి మన అనువాదికులు, ఎం.టి.ఏలో అనువాదం చేస్తూంటారు. కాని ఎప్పుడు ఏ కార్యక్రమము నిర్వహించినను, జల్సాలను ఏర్పాటు చేసినను వాటిలో అనువాదం సరిగా చేయాలి.

డీనిహార్కింగ్ అను మరొక అతిథురాలు జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు. “నేను విద్యనభ్య సిస్తున్నాను. నాలుగు సంవత్సరాల క్రితం నేను ఒక సంస్థలో చేరి డచ్ భాషను నేర్చుకోవడం ప్రారంభించాను. అక్కడ నాకు ఒక పాకిస్తాన్ జంటతో పరిచయం ఏర్పడింది. వారు కూడ డచ్ భాషను నేర్చుకోవడానికి వచ్చేవారు. పరిచయాలు పెరిగిపోవడం వలన వారికి అన్ని విధాలుగా నేను సహాయమును అందిస్తానని నమ్మకాన్ని కల్పించాను. ప్రతి వారం వారు కొన్ని గంటల పాటు మాతో గడిపేవారు, వారి పిల్లలు కూడ మాతో చనువుగా ఉండేవారు. ఆ పిల్లల ద్వారానే నాకు జమాఅత్‌ను గూర్చి తెలిసింది. అలా నేను ఇక్కడికి రాగలిగాను, ఇక్కడి పరిసరాలు నాకు బాగా నచ్చాయి. మీ ఖలీఫా గారు కూడ శాంతి సామరస్యములు, పరస్పర సత్సంబంధాలను గూర్చి బోధించారు. నేను కులరీత్య క్రైస్తవురాలిని, మీ జమాఅత్ సభ్యులు కేవలం అహ్మదీయులతో గాకుండా పరిచయం ఉన్న అన్ని కులాల వారితో సహృదయముతో మెలుగుతుంది. ప్రత్యేకించి ఒక ముసల్మాను మార్గదర్శకుడి నోటి నుండి ఇలాంటి మాటలు వినడం నిజముగా నన్ను అబ్బురపరిచింది. ఎందుకనగా ప్రస్థుత కాలంలో ఇస్లాంను గూర్చి తప్పుడు ఊహాగానాలను ప్రచారం చేయబడుచున్నాయి.” మరల నన్ను ఉద్ధేశిస్తూ వారిట్లనిరి. “ మీరు ప్రపంచంలో నెలకొన్న అశాంతిని గూర్చి ప్రస్తావించారు. మరియు శాంతి స్థాపన కొరకు ప్రాధాన్యత నిచ్చారు. మనం ఈ భూమండలంలో పరస్సరం కలసిమెలసి ఉంటున్నాము. కావున మన మందరం కలసి శాంతి స్థాపన కొరకు అన్ని విధాలుగా ప్రయత్నించాలి.”

మరల హాలేండ్ దేశంలోని అల్మేరే నగరంలో అక్కడి జమాఅత్ సభ్యులు కూడ ఒక మస్జిద్‌ను నిర్మించారు. అది కూడ పూర్తిస్థాయిలో మస్జిద్ రూపు రేఖలతో నిర్మించబడింది. ఆ మస్జిద్ ప్రారంభోత్సవం కూడ జరిగింది. అక్కడి అల్మేరే చర్చ్ యొక్క చైర్మన్ హాయూ వేతజిల్ గారు కూడ ఆ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ మీ జమాఅత్ శాంతి సందేశమునిస్తుంది. మీ ఖలీఫా గారు శాంతి స్థాపన మరియు మతస్వాతంత్రమును గూర్చి చాలా మంచి ప్రసంగం చేశారు. అమ్మేరేలో చాలా కాలం నుండి క్యాథలిక్‌లు మరియు ప్రొటెస్టెంట్‌లు కలసి మేలసి సామరస్యముగా ఉండేవారు. ఇకపై అహ్మదీయులు కూడ మాతో కలసి సామరస్యముగా ఉంటారని మేము ఆశిస్తున్నాము.” బాలీ ఓవే తజల్ గారు చర్చిని గూర్చి కూడ మట్లాడవలసి ఉండేది. కాని అక్కడ ఉన్న అహ్మదీయుల నడవడిక వలన అందరు అల్లాహ్ తాలా దయ వలన అహ్మదీయు లందరు కలసి మెలసి, సామరస్యముగా ఉంటారని చెప్పుకొచ్చారు.

జకరియ్య అను మరొక అతిథులు అరబ్ నుండి వచ్చిరి. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియపర్చిరి. “ ఇది చాలా మంచి కార్యక్రమము, మీ ఖలీఫా గారి ప్రసంగమును కూడ నేను ఆలకించాను. ఒకవేళ మనం నిజముగా శాంతిని ఆశించువారమే అయినచో ఈ ప్రసంగంలో తెల్పిన విషయాలను తప్పక పాటించాలి. నేనొక అరబ్ వ్యక్తిగా తెల్పుమరొక విషయమేమనగా, ఈ కార్యక్రమమును ప్రారంభించుటకు ముందు మీరు పవిత్ర ఖుర్‌ఆన్ పఠనం చేశారు. ఈ దేశాలలో నివసిస్తున్న మీరు ఇంత అద్భుతముగా పవిత్ర ఖుర్‌ఆన్ పాఠనం చేయడంను చూసి నేను నిజంగా ఆశ్చర్యపోయాను.”

మరల ఇక్కడి ప్రాంతీయ అతిథురాలు దీనే కే గారు తమ అభిప్రాయ మును ఈ విధముగా తెల్పిరి. “ఈ కార్యక్రమమును ఎంతో గొప్పగా నిర్వహించడం జరిగింది. మీ ఖలీఫా గారి ప్రసంగంను నేను చాలా ఆసక్తితో విన్నాను. ఎంతో అబ్బురపర్చింది. మహిళల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. నేను మొదటి సారిగా ఇక్కడి వచ్చాను. ఇక ముందు కూడ మీ మస్జిద్‌ను సందర్శించుటకు వచ్చెదను. జమాఅత్ మహిళలను పదే పదే కలుస్తూ నా పరిచయాన్ని పెంచుకుంటాను.”

మరొక ప్రాంతీయ అతిథులు తమ అభిప్రాయమును ఈవిధముగా తెల్పిరి: “ముసల్మానులు నిర్వహించు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం నాకు ఇదే మొదటి సారి. కార్యక్రమములో పాల్గొనుటకు బయలు దేరుచుండగా “అక్కడ జాగ్రత ఉండుము, ఎప్పుడు ఏమి చేస్తారో ముసల్మానులకే సరిగా తెలియదు” అని మా పొరుగు నాకు సూచనలు ఇచ్చిరి. కాని ఈ కార్యక్రమ ములలో పాల్గొన్న తరువాత నాకు చాలా ఆనందం కల్గింది. మీ జమాఅత్ సభ్యులు కార్యక్రమము ప్రారంభము నుండి చివరి వరకు మా పట్ల చాలా మర్యాదగా, శ్రద్ధతో మెలిగారు.

మరల ఇక్కడి ప్రాంతీయ మరొక అతిథురాలు అయూలిన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. “ ఇంతటి చక్కటి ఇస్లాం దృశ్యాన్ని ప్రపంచానికి తెలియకుండా చేయడం చాలా దురదృష్టకరం. మీ జమాఅత్ సభ్యులు చాలా కష్టపడువారు, ఆతిథ్యస్వభావికులు, ఈ మస్జిద్‌ను నేను మొదటి సారిగా ఈ రోజే చూస్తున్నాను. ఇకపై కూడ నేను తరుచుగా మీ మస్జిద్‌కు రావడానికి ప్రయత్నించెదను. ఎందుకనగా మీ మస్జిద్‌లో నాకు చాలా మనశ్శాంతి లభిస్తుంది.”

ఈ కార్యక్రమముల తరువాత ఫ్రాన్స్ పర్యటన ప్రారంభమైనది. అక్కడి వారి అభిప్రాయాలు కూడ ఇలాగూ చాలా ఉన్నాయి. కాని వాటిలో నుండి కొన్నింటినే నేను మీముందు ప్రస్తావించెదను. ఫ్రాన్స్‌ను పర్యటించడానికి గల కారణం అక్కడ జల్సా సాలాన నిర్వహించడం జరిగింది. అక్కడ కూడ ముస్లిమేతరులు, అహ్మదీయేతరులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 75 మంది అతిథులు పాల్గొన్నారు. ఆ సమావేశంలో పాల్గొన్న వారిలో ఒక అతిథిరాలు వృత్తి పరంగా సామాజిక శాస్త్రవేత్త. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి: “ మీ ఖలీఫా గారు ఫ్రాన్స్‌లో జరిగిన దాడులన్నింటిని ఖండిస్తున్నామని ప్రకటించారు, ఆపై ఇలాంటి దాడులకు ఇస్లాం ధర్మానికి ఎలాంటి సంబంధము లేదని ఎంతో స్ఫష్టముగా తెలియ పర్చారు.” మరల వారిట్లనిరి. “ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారు పరిచయం చేసిన ఇస్లాం బోధనలను చూసినచో ముస్లిములు ఎంతో సులువుగా పాశ్చాత్య దేశాల జీవనశైలిలో ఒదిగిపోగలరని అర్థమవుతుంది.” వారు మరల ఇట్లనిరి. “ పాశ్చాత్య దేశాలలో ముస్లింలకు చోటు లేదని, ముస్లింలు ఈ దేశస్థులతో కలసి మెలసి జీవనం సాగించలేరని ప్రచారం చేయడం అక్షరాల అసత్యం. అలా ప్రచారం చేయువారు నేటి ప్రసంగాన్ని తప్పకుండా వినాలి.”

మరల ఈరాన్ నుండి మన జల్సా సాలానలో పాల్గొన్న ఒక అహ్మదీయేతర మిత్రులు ముర్తజా గారు, వారికి నేడే అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి ఖలీఫతుల్ మసీహ్ ప్రత్యేకతలను గూర్చి తెలిసిందని తెల్పుచూ తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చారు: “ ప్రపంచంలో అనేక మంది ఇస్లాంకు వ్యతిరేకముగా దుష్ప్రాచారములు చేయుచున్నారు. మీ ఖలీఫాగారు ఆ దుష్ప్రాచారము లన్నింటినికి ఘాటుగా, ధీటైన సమాధానమునిచ్చారు. ముసల్మానులలో నేడు వారి ధర్మము మరియు విశ్వాసములను గూర్చిన అవగాహనే వారికి లేని పరిస్థితి నెలకొన్నది. వారందరు మీ ఖలీఫా ద్వారా ఇస్లాం బోధనలు నేర్చుకోవాలి.” వాస్తవమేమనగా,

వర్తమాన ఇమాం హజ్రత్ మసీహ్ మౌవూద్ మహ్దియే మౌవూద్‌తో అనుబంధమును ఏర్పర్చుకున్నప్పుడే స్వచ్ఛమైన ఇస్లాం గురించి తెలుస్తుంది. వారందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరాలనే అవగాహన కలుగనంత వరకు వారికి స్వచ్ఛమైన ఇస్లాం, నిజమైన ఇస్లాం బోధనలు తెలియవు. మొత్తానికి మరల వారిట్లనిరి. " జీహాద్ అంటే ఏమిటి?, దాని విషయంలో ఎందుకు తప్పుడు విశ్లేషణలు చేస్తున్నారు? అనే అంశాలను గూర్చి ఖలీఫా గారు నేడు ఎంతో స్పష్టముగా తెలియజేశారు. ఖలీఫా గారు ఇస్లాం ఆరంభ కాలము నాటి మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఘటనలను ఎంతో చక్కగా వివరించారు. వీటి ద్వారా ఇస్లాం ఒక శాంతియుత ధర్మమని అర్థమవు చున్నది. నేను నా జీవితంలో మొదటి సారిగి ఇంతటి విజ్ఞతతో కూడిన ప్రసంగంను విన్నాను. "

మరల మరాకిష్ నుండి వచ్చిన ఒక అహ్మదీయేతర అతిథులు సుఫియాన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు : " మీరే స్వచ్ఛమైన, నిజాయితి గల ముస్లిములని నాకు నేటి ప్రసంగం ద్వారా అర్థమైంది. మీరు ముస్లిములు కాదని ప్రచారం చేయువారు అసత్యులు. మౌల్వీలు నాకు అహ్మదియ్యత్‌ను గూర్చి బాల్యం నుండి నేర్పినవన్ని అసత్యాలని తేలింది. కాని నేడు ఫ్రాన్స్‌లో ఇస్లాం ధర్మము మరియు ముసల్మానులతో ప్రజలు భయపడు చున్నారు. ఏ విధముగా ఈ భయాందోళనల నుండి వారిని దూరం చేయాలో మాకు తెలిసేది కాదు. ఈ ఆరోపణలను ఏవిధముగా ఎదుర్కొవాలో కూడ మాకు తెలిసేది కాదు. నేడు మీ ఖలీఫాగారు ఎంతో చాతుర్యముతో ఇస్లాంపై చేయబడిన ఆరోపణలను దూరం చేశారు." అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరితేనే నిజమైన ఇస్లాంను గూర్చి తెలుస్తుంది అని నేను ముందుగానే తెలిపాను.

మరొక క్రైస్తవ మిత్రులు జోకెబ్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు: "ఇలాంటి కార్యక్రమాలు ప్రపంచానికి చాలా అవసరం. మీ ఖలీఫా గారు వివిధ జాతులు, మతాల మధ్య ఉన్నటు వంటి దూరాలను తగ్గిస్తున్నారు." వారే మనకు ఇలా నచ్చజెప్పిరి. " ఉగ్రవాదులకు కేవలం రాజకీయ లక్ష్యాలే గలవు. ధర్మము ఒక రక్షణ కవచం. ధర్మానికి భయపడ కూడదు. ఖలీఫా గారు పదే పదే స్వేచ్ఛ స్వతంత్రములను గూర్చి ప్రస్తావించారు. ఈ విషయం ఫ్రాన్స్ ప్రజలకు ఆశ్చర్యమును కల్గిస్తుంది. ఫ్రాన్స్ ప్రజలలో ఇస్లాంను గూర్చి మరొక అభిప్రాయము గలదు. "

మరల థంక్ టాంక్‌లో పనిచేయున్న మెక్సినే ఆన్‌ఫ్రే గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు: " ఈ రోజు నిజానికి నా జీవితంలో మరిచిపోలేని రోజు. ఈ రోజు నేను ప్రత్యక్షముగా మీ ఖలీఫా గారి ప్రసంగమును విన్నాను. వారు నిజాన్నే ప్రస్తావించారు. విద్వేషం చెలరేగుచున్న అంధాకార జీవనంలోకి మనం పయణిస్తున్నాము. ఇందుకు కారణం మతము కాదనే వాస్తవాన్ని మరియు ప్రజలు ఇస్లాంతో భయపడకూడదని ఎంతో స్పష్టముగా తెలియ జేశారు. తీవ్రవాదులు మతాన్ని గుప్పట్లో పెట్టుకున్నారు. దానిని కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొనుచున్నారు. ఇది ఖచ్చితముగా నిజమే. దీనితో నేను కూడ ఏకీభవిస్తున్నాను." మరల వారిట్లనిరి. " మనం మన భావితరాల వారికి ఎలాంటి ప్రపంచమును వదిలి వెళ్ళుచున్నాము అనే వాస్తవాన్ని ఖలీఫాగారు మనకు అర్థమవునట్లు వివరించారు." మరల ఇట్లనిరి. " ఈ ప్రసంగంను ముద్రించాలి. అందరికి అందజేయాలి." ఇది థంక్ టాంక్ సభ్యుని అభిప్రాయము.

మరల అక్టోబర్ 8వ తేదిన నేను ముందుగా తెల్పినట్లు యునెస్కోలో ఒక వేడుకను నిర్వహించడం జరిగింది. ఆ వేడుకలో కూడ 91 మంది అతిథులు పాల్గొన్నారు. వీరిలో యునెస్కోకు చెందిన మరియు మాలికి చెందిన రాయ బారులు, ఫ్రాన్స్ నుండి కేంద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అనేక మంది ఉద్యోగులు, ధర్మాధాయ శాఖకు చెందిన రాయబారి, ధర్మధాయ శాఖకు చెందిన డైరెక్టర్, నాటో మేమోరియల్ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, కౌన్సిలర్లు, మేయర్లు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన డైరెక్టరులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరు పాల్గొన్నారు.

మాలి నుండి యునెస్కోకు చెందిన ప్రతినిధి ఉమర్ కాయిత గారు తమ అభిప్రాయమును వెల్లడిస్తూ ఈ విధముగా తెల్పినారు: "ఇమాం జమాఅత్ శాంతిని పెంపొదిస్తున్నారు. నేను మీ శాంతి సందేశమును విన్నందున మీకు శుభాకాంక్షలు తెల్పుచున్నాను. యునెస్కో ఒక ఆదర్శవంతమైన ప్రదేశం. అందుకే ఇక్కడ శాంతి సామరస్యతలను గూర్చి చర్చించుకొను అవకాశాలు చాలా గలవు." ఆ తరువాత వారు జల్సాలోని ఉపన్యాసములు, ప్రసంగాల ద్వారా వారు తెలుసుకున్న విషయాలను గూర్చి కూడ తమ అభిప్రాయాలను వినిపించారు. మరల వారిట్లనిరి: " నేడు ముస్లిం సమాజానికి కూడ ఈ బోధనలే చాలా అవసరం. మాలిలో ఉండేవారు అసలు ముస్లింలే కారు. అంతర్జాతీయ న్యాయము, పరస్పర సత్సంబంధాలను గూర్చి ఇమాం జమాఅత్ అహ్మదియ్యా చేసిన ప్రసంగం నేడు ప్రపంచానికి చాలా అవసరం."

మరల న్యాటో మెమోరియల్ అధ్యక్షులు మిష్టర్ బ్రెన్‌టన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. జల్సాలో పాల్గొని చాలా సంతోషంను వ్యక్తపర్చెను. నేను పాల్గొన్నానని వారు ఎంతో సంతోషంగా తెల్పినారు: ఆ తరువాత వారిట్లనిరి. " ఈ వేడుక చాలా ముఖ్యమైనది, చారిత్రాత్మక మైనది. దీని ద్వారా శాంతి సామరస్యతలు, సోదరభావాలు, మత సామరస్యాలు నెలకొంటాయి. అధికులు ఇమాం జమాఅత్ అహ్మదియ్యా గారి ఈ సందేశాన్ని వినాలని నేను ఆశిస్తున్నాను. వీరు ఎంతో శాంతియుతముగా, ఓర్పుతో కూడిన స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చి బోధిస్తున్నారు. ఈ సందేశం తీవ్రవాదుల నడవడికలకు పూర్తి భిన్నము. ఇమాం జమాఅత్ అహ్మదియ్యా ఈ

ందేశాన్ని వ్యాపింపజేయుటకు చాలా కృషి చేయుచున్నారు. శాంతి స్థాపన కోసం ప్రయత్నించడం చాలా గొప్ప పని. ఈ కార్యమును వ్యాపింపజేయుటకు మనం కూడ వీరికి సహకరించవలెను. మనలో ప్రతి ఒక్కరు శాంతి స్థాపనకు కృషి చేయాలి. ఈ బాధ్యతను అన్ని స్థాయిల వారు చేపట్టాలి. ఇందుకోసం తమ ఉదాహరణను చూపాలి."

మరల ఫ్రాన్స్‌లో మాలికి చెందిన క్యాథలిక్ సభ్యుల అసోసియేషన్ అధ్యక్షుడు దియాలో గారు కూడ ఈ వేడుకలో పాల్గొన్నారు.వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు : "నాకు చాలా కాలం నుండి అహ్మదీయులతో పరిచయం ఉన్నది. నేడు మనకు ఇక్కడ లభించిన సందేశాన్ని ఇతర ధర్మాలవారు కూడ తమ తమ వారికి అందజేయాలి. ఇది ఎంతటి ప్రియమైన సందేశమనగా, ఈ సందేశాన్ని విన్న తరువాత నా మనస్సులోనే ఇస్లాం అభివృద్ధి కొరకు ప్రార్థించాలనే కోరిక కల్గింది." వీరు క్యాథలిక్ క్రైస్తవులు. మరల వారిట్లనిరి. " ఇమాం జమాఅత్ అహ్మదియ్యా పరిచయం చేసిన ఇస్లాం ఒకవేళ ఈ ప్రపంచంలో స్థిరపడినచో ప్రపంచంలో ఉన్నటువంటి సమస్యలన్ని కనుమరుగైపోతాయి. ఇతరుల మనోభావాలను ఎదుటివారు గౌరవించినచో ప్రపంచంలో నిర్మొహమాటంగా శాంతియుత వాతవరణం నెలకొంటుంది. పరస్పరం గౌరవించుకోవడం చాలా ముఖ్యం. మనలో ప్రతి ఒక్కరు తమ తమ ధర్మముపై స్థిరపడి యున్నారు. కాని మనందరి ఏకైక సిద్ధాంతం ఏకేశ్వరుడైన దైవం. "

మరొక అతిథి బర్నండ్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: " మేము టీ.వి లో ప్రతి రోజు ఇస్లాంను గూర్చి వింటున్న దుష్ప్రాచారాలకు భిన్నముగా నేడు ఇస్లాం బోధనలను వింటున్నాము. ఇదే స్వచ్ఛమైన ఇస్లాం. మదీనాలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా ఒక గొప్ప సమాజాన్ని నెలకొలిపారు అనే విషయాన్ని నేను ఈ రోజు తెలుసుకున్నాను. విజ్ఞాన శాస్త్రాభివృద్ధిలో ఇస్లాం చేసిన కృషిని గూర్చి, ప్రపంచానికి విద్యను అందించిన విధానం ను గూర్చి నేను ఈ రోజు చాల విషయాలను తెలుసుకున్నాను."

మరల ఫ్రాన్స్‌కు చెందిన ఒక మానవ హక్కుల సంస్థ సభ్యులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " ఈ ఉపన్యాసము చాలా బాగుంది, ఎంతో ప్రభావితం చేసింది. సంపూర్ణ పరిజ్ఞానం అందరికి కావాలి. విజ్ఞానాన్ని విస్తరింపజేయు అంశాలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. విజ్ఞాన శాస్త్రములో ఇస్లాం చేసిన సేవలను గూర్చి మీరు ఎంతో వివరణగా తెల్పినారు. ఇది ఎంతో ఆసక్తికరమైన అంశం."

మరల అక్కడి నగర పాలక సంస్థ సభ్యులు ఒకరు కూడ మన కార్యక్రమములో పాల్గొన్నారు. వారు ఇట్లనిరి. " నేను కౌన్సిల్‌లో వివిధ జాతుల మధ్య భేదాభిప్రాయాలు చూపకుండా అడ్డుకునే శాఖకు ఇంచార్జ్‌గా పని చేయుచున్నాను. ప్రత్యేకించి మీ ప్రసంగం, అందులోని ముఖ్యాంశాలు ఎంతో ఆసక్తితో విన్నాను. ప్రత్యేకించి మీరు మహిళలకు కూడ పురుషులతో పాటు సమానమైన విద్యాహక్కును కల్పించాలని సూచించారు. ఆపై అంతర్జాతీయ స్థాయిలో మత సామరస్య వేదికను ఏర్పాటుచేయాలని కోరారు ఇది కూడ నేటి కాలానికి చాలా ముఖ్యం.ఆ తరువాత మీరు ఆఫ్రికాలో నిరుపేద ప్రాంతాలలో మంచినీటి ఏర్పాట్లు, విద్యవైద్య సదుపాయాల విషయంలో మీ జమాఅత్ చేపట్టిన కార్యక్రమాలను గూర్చి వివరించారు." మరల ఇట్లనిరి. " సాధారణముగా ఫ్రాన్స్ మరియు దాని అనుబంధ ఇతర దేశాలలో ఇస్లాంను గూర్చి చర్చించినప్పుడు కేవలం ఇస్లాం పట్ల గల భయాందో ళనలను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. సమాజంలో కూడ ఇస్లాం అంటేనే భయాందోళనలు కల్గుతున్నాయి. ఇలాంటి వాతవరణంలో ఇస్లాంను గూర్చి మంచి విషయాలను, ప్రజా శ్రేయస్సు కార్యక్రమాలను గూర్చి వినే అవకాశం లభించింది. ఈ విషయం పట్ల నేను హర్షిస్తున్నాను." మరల వారిట్లనిరి. " మీ కార్యక్రమాలలో పాల్గొనాలనే కోరిక నాకు ఉండేది. మీ జమాఅత్ ఏ విధముగా కొనసాగుతుంది?. ఎలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టుతుంది?. అనే విషయాలను తెలుసుకోవాలనే ఆకాంక్ష ఉండేది. కావున నేడు నా కోరిక నెరవేరింది."

మరల అలేగ్జండర్ అను మరొక అతిథి తమ అభిప్రాయాలను ఈ విధముగా

తెల్పినారు. " ఖలీఫాగారు శాంతిస్థాపనపై ప్రసంగం చేశారు, వారు చేసిన ప్రసంగమంతయు సత్యముపై ఆధారపడి యున్నది. వారు ఎంతో స్పష్టముగా, బహిరంగముగా వాస్తవాలను ప్రస్తావించారు. అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే బానిసత్వంను గూర్చి ఎంతో వివరముగా ప్రజలకు తెలియ జేసింది. ఇదెంతో విలువైన సందేశం. ముసల్మానులలోని అహ్మదీయులు ఈ సందేశాన్ని అందించడం ప్రత్యేకత. నిజానికి ఇది ఒక చిన్న జమాఅత్. "

మరొక మహిళ జర్నలిస్ట్ తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: " నేను ఖలీఫాగారి ప్రసంగంను విన్నాను. చాలా ఆకట్టుకున్నటు వంటి ప్రసంగం అది. ప్రపంచంలో ఇస్లాం విద్యా రంగంలో ఏ స్థాయిలో అభివృద్ధి చెందినది అనే విషయం తెలుసుకొని నేను ఆశ్చర్యపోయాను. ఈ విద్యా రంగంలో ముసల్మానులు చేసిన కృషిని, అందుకు ఉదాహరణలను, కూడ వారు తమ ప్రసంగంలో తెలిపినారు. పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా శాంతిపూర్వక సమాజాన్ని స్థాపించారో తెల్పునట్టి ఉదాహరణలను కూడ పేర్కొన్నారు. ఈ రోజు ఇక్కడ నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. "

మరల మరొక అతిథి మిష్టర్ బ్రేజియు విల్లి గారు వీరు ఒక స్వచ్ఛంద సంస్థలో పని చేయుచున్నారు. తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " ఇది ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నటు వంటి వేడుక. ఎంతో గొప్ప సందేశమును అందించడం జరిగింది. ఇదొక చారిత్రాత్మక సందేశం. ఈ సందేశాన్ని ప్రపంచమంతయు తప్పకుండా వినాలి. ఈ ప్రసంగం ద్వారా నేను కూడ ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. నాకు కూడ శాంతిసామరస్యతల వాస్తవికత, అవశ్యకత అర్థమైనది."

ఆ తరువాత సట్రాస్ బర్గ్‌లో మస్జిద్‌ను ప్రారంభించడం జరిగింది. జర్మని సరిహద్దులోని ఫ్రాన్స్ యొక్క ఈ రెండవ నగరం గలదు. ఈ కార్య క్రమములో 191 మంది అతిథులు పాల్గొన్నారు. వారిలో ఆ ప్రాంత పార్లమెంట్ సభ్యులు, 5 పట్టణాల మేయర్లు, ఇతర ధార్మిక సంఘాల ప్రతినిధులు, అనేక అసోషియేషన్స్‌లకు చెందిన అధ్యక్షులు. వివిధ శాఖలకు చెందిన ప్రధాన నిర్వాహోకులు, చుట్టు ప్రక్కల ఉన్నటువంటి గ్రామాల సర్పంచులు మొ॥వారు కూడ ఉన్నారు. ఆయా ప్రాంతాలలో ముస్లింల పట్ల వీరికి చాలా భయాందోళనలు, ఇస్లాం పట్ల ద్వేషాలు గలవు. వీరు పాల్గొనడం వలన వారిపై ఇస్లాం బోధనల ప్రభావం పడింది. ఫలితముగా అనేకులు ప్రభావితులైనారు.

ఫ్రెంచ్ పార్లమెంట్ సభ్యులైన మార్టెన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు. " మీరు ఎంతో ఆదర్శవంతమైన సందేశాన్ని ఇచ్చినందున నేను చాలా సంతోషిస్తున్నాను, ఒక శాంతిపూర్వక, సోదరభావంను పెంపొందించు సందేశమును అందించారు, ఇది ప్రపంచ ప్రజలందరికి ప్రయోజనం చేకూర్చును." మరల వారిట్లనిరి. " అహ్మదీయులు చాలా చురుకుదనం గలవారు, వీరు ఏదో ఒకటి సాధించాలనే పట్టుదలతో కృషి చేస్తుంటారు, వారి లక్ష్యము వారి ఆచరణలు , నడవడికతోనే కళ్ళకు కట్టినట్లు కనిపించును. నేను మళ్ళి సమయం చూసుకొని వస్తాను, అప్పుడు కొద్ది మంది మాత్రమే ఉంటారు, కావున ప్రశాంతముగా కలసి మాట్లడుకోవచ్చును. అప్పుడే మీ నిర్వాహాణ వ్యవస్థను గూర్చి క్షుణ్ణముగా తెలుసుకోవచ్చు. ఈ అంశాలు ఇక్కడి సమాజ శ్రేయస్సు కొరకు, సమాజీకులు ప్రగతి కొరకు చాలా ముఖ్యం. " మరల ఇట్లనిరి. " మీ ఖలీఫా శాంతి స్థాపనను గూర్చి ప్రసంగించారు, సహనంను ప్రదర్శించమని బోధించారు. ఫ్రాన్స్ దేశానికి, ఫ్రాన్స్ ప్రజలకు ఈ సందేశం ఎంతో ముఖ్యం. మనం మీడియా ద్వారా తెలుసుకొను ఇస్లాంకు వాస్తవ ఇస్లాంకు చాలా వ్యత్యాసం గలదనే విషయాన్ని ముందుగా ఫ్రాన్స్ ప్రజలు గుర్తించాలి. మనకు స్వచ్ఛమైన, నిజమైన ఇస్లాంను గూర్చి తెలుసుకోవలసిన అవసరం ఎంతైన గలదు. "

మరల బారిన్ పట్టణానికి చెందిన కౌన్సిలోని ఒక శాఖకు చెందిన ఉప నిర్వాహకుడు ఈ వేడుకలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియపర్చిరి. " మాప్రాంతములో టిబెట్‌కు చెందిన కొందరు బౌద్ధ మతస్థులు యురోపియన్ క్షేత్రాలు గలవు. నేను మతాల పట్ల అవగాహనను కల్గియున్నాను. క్రైస్తవం, యూదత్వం, జోడు క్రైస్తవం, బౌద్ధ మతస్థులు చేయు సేవాకార్యక్రమాలను గూర్చిన అవగాహన కూడ నాకు గలదు. కాని ఈ రోజు నేను విన్నటువంటి ప్రసంగానికి చాలా ప్రభావితుడినయ్యాను. ఎందుకనగా మీరు ఉచ్చరించిన పదాలు, మీ దూరదృష్టి మరియు మీ నినాదం " అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" ఇవన్నియు ఇస్లాం యొక్క అందమైన రూపాన్ని కన్నుల ముందు కదిలించాయి. నేడు ఇస్లాంను గూర్చి ప్రజలలో ఉన్నటువంటి అభిప్రాయాలకు భిన్నముగా మీరు ఇస్లాం బోధనలను తెలియపరిచారు. మీ పదాలలో, మీ దృష్టి కోణంలో ఒక అనుబంధము గలదు. మీరు అన్ని మతాల వారికొరకు ఇస్లాం ద్వారాలను తెరచి ఉంచారు. ఇస్లాం ధర్మమే శాంతియుత మార్గానికి నిదర్శనమని నాకు ఈ రోజే అర్థమైనది.

మరల సట్రాస్ బర్గ్ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమములో యుబాజియా గారు మరియు బహుశా వారి భార్య ఇరువురు ఈ కార్య క్రమములలో పాల్గొన్నారు. వారు ఇట్లనిరి. " ఈ రోజు నిర్వహించిన మీ కార్యక్రమములో పాల్గొనాలని మమ్ము మీరు ఆహ్వానించినప్పుడు ముందుగా మేము ఇంటెర్‌నెట్‌లో మీ జమాఅత్‌ను గూర్చి కొన్ని విషయాలను సేకరించాము. అహ్మదియ్య జమాఅత్ కార్యక్రమాలను చూసిన తరువాత సహృదయంతో మీ ఆహ్వానాన్ని స్వీకరించాము. ఇక్కడ అన్ని మతాల సామరస్యతకు పునాది వేస్తూ, దానిని విస్తరింపజేయడం మాకు ఎంతో ఆనందాన్ని కల్గించింది. ప్రపంగంలలో కూడ మానవత్వ పరిరక్షణ, హక్కులు, పొరుగు వారి హక్కులు, ప్రాధాన్యతలను గూర్చి ప్రత్యేకించి ఇస్లాం బోధనల ద్వారా తెలియపర్చుడం జరిగింది. "

కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మన కార్యక్రమాలలో పాల్గొనుటకు వచ్చు అతిథులు ముందుగా మన జమాఅత్‌ను గూర్చి ఇంటర్‌నెట్‌లో వివరాలు సేకరించెదరు. అక్కడే వారికి స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చి తెలుస్తుంది.

మరొక అతిథుడు ఇట్లనెను. "నా మనోభావాలను మీ ముందు వ్యక్తపర్చుటకు నాకు పదాలే దొరకడం లేదు. ఇస్లాంలో ఇలాంటి ఒక వర్గము ఉన్నదనే విషయం ఇప్పటి వరకు నాకు తెలియదు. మా వీధిలో కొందరు నన్ను కలసి ఈ కార్యక్రమానికి రమ్మని ఆహ్వానించారు. కావున నేను ఇంటర్‌నెట్ దార్వా మీగురించి కొన్ని విషయాలు తెలుసుకొని మనస్సు సంతృప్తి చెందిన తరువాత ఈ కార్యక్రమములో పాల్గొనాలని నిర్ణయించుకున్నాను. నేను ఎంత మంచి నిర్ణయాన్ని తీసుకున్నానో ఇక్కడికి వచ్చాక తెలిసింది. ఈ రోజు నేను ఇక్కడ విన్న ప్రసంగంను కొనయాడకుండా ఉండలేను. ఇస్లాం యొక్క ఈ వర్గము ఎంతో శాంతియుత వర్గము. ఈ వర్గమే ఇస్లాం ధర్మమునకు అసలైన ప్రతిరూపం. ఈ ఇస్లాంలో మానవత్వం గలదు, ప్రేమాభిమానాలు గలవు. ఇన్ని రోజులుగా మాకు పరిచయమైన ఇస్లాం అసలైన ఇస్లాం కాదని, మరొకటని నాకు ఈ రోజే తెలిసింది. ఇస్లాం జీవవైవిద్య బోధనలు క్రైస్తవ బోధనలను పోలినట్లు గలవు." వీరు తప్పని పరిస్థితులలో ఈ విధముగా ప్రకటిస్తుంటరు, లేనిచో వారి వ్యక్తి గత భేటీలలో క్రైస్తవ బోధనలకన్న ఇస్లాం బోధనలే ఉత్తమమైనవని కూడ స్వీకరించిన సందర్భాలు గలవు. మరల ఇట్లనిరి. " ఖలీఫాగారి ప్రసంగాల ద్వారా ఇదొక అసాధరణమైన జమాఅత్ అని నేను అర్థం చేసుకున్నాను."

మరల జెస్టన్ గారు అను మరొక అతిథుడు, వీరు జిల్లా కౌన్సిల్ అధ్యక్షులు. తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " ప్రారంభములో ఇక్కడ ఒక మస్జిద్ నిర్మించబడిందని తెలిసినప్పుడు నాలో అనేక భయాందోళనలు ప్రారంభమయ్యాయి. కాని నేను మీ నినాదంను అనగా అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు చూశాక నేటి కాలంలో ఇంత ఆప్యాతతో కూడిన నినాదంను ఎవరు నినాదించగలరు. దానిని స్వీకరించకుండా ఎవరు ఉండగలరు. అహ్మదియ్య జమాఅత్ ఉగ్రవాదం మరియు తీవ్రవాదానికి వ్యతిరేకముగా ఒక ఖడ్గము వలే చేయవచ్చును. ఒక ప్రత్యేక బాధ్యతను నిర్వర్తించగలదు. ఫ్రాన్స్‌లో ప్రజలు అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి అంతకగా పట్టించుకోరు, కాని ఉగ్రవాదం, తీవ్రవాదం విషయంలో అహ్మదియ్య జమాఅత్ చెప్పినట్లే నడుచుకోవాలి. వారి నుండే ఇందుకు పరిష్కారంను తెలుసుకోవాలి. అందుకే మీరు ఇంకా చాలా కష్టపడాల్సి ఉంటుంది. అందుకోసమే మీరు ఇంకా ఎక్కువ సమయంను ఈ కార్యమునకై కేటాయించాలి.

మరల లోక్ గింజిక్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. వీరు కూడ ఒక పట్టణానికి మేయరు. వారిట్లనిరి. నేను మొదటి సారి మస్జిద్‌లోకి అడుగుపెట్టాను, ఒకవేళ మస్జిద్‌కు రావడం ఈ విధముగానైతే నేను ప్రతిరోజు మీ మస్జిద్‌కు రాగలను, నేను ఈ మస్జిద్‌కు రావడం వలన నాకు ఎంతో మనశ్శాంతి, సంతృప్తి లభించాయి. ఆ భావాలను నేను పదాలలో వ్యక్త పర్చలేను.

మరల నేను అక్కడి నుండి అక్టోబర్14కు జర్మనికి వెళ్ళాను. అక్కడ మస్జిద్ వేజ్‌బాదన్ ప్రారంభోత్సవ కార్యక్రమము జరిగింది. మస్జిద్‌లో పెద్ద ప్రాంగణం లేనందున మరొక అద్దె హాలులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమములో 370 మంది అతిథులు పాల్గొన్నారు. ఆ కార్యక్రమములో లార్డ్ మేయర్ మొ॥వారు కూడ పాల్గొన్నారు. కాని అక్కడి అస్లెంబి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రతినిధులు కూడ ఆయా కార్యక్రమములో పాల్గొనడం

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

జరిగింది. అనేక ప్రభుత్వ శాకలకు చెందిన డైరెక్టర్లు కూడ పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, ఫ్రాద్రీలు, డాక్టర్లు, న్యాయవాదులు మొ॥వారు కూడ ఆయా కార్యక్రమములో పాల్గొన్నారు.

క్యాథలిక్ చర్చికి చెందిన ఒక ఫాద్రి తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించెను. “మీరు చేసిన ప్రసంగంలో అన్ని సమస్యలకు పరిష్కారాలు లభించాయి. నేను మీరు చెప్పిన పరిష్కారాలతో ఏకీభవిస్తున్నాను. ఇతరలను ప్రేమించడం, ఇతరుల హక్కులను చెల్లించడం వంటివి మా గ్రంథాలలో కూడ ఉన్నాయి. నేటి వరకు నేను ఇస్లాం దేవునిపై ఇంత గొప్ప ప్రసంగాన్ని వినలేదు. దేవుని ఏకేశ్వరవాదంతోపాటు ఆ ఏకేశ్వరుడే ప్రపంచములోని అన్ని మతాల వారిని, దేశాలను, మానవ సమాజాన్ని సంరక్షించే దేవునిగా నిరూపించారు. తమ శ్రేయస్సును, తమ సందేశాన్ని ప్రపంచానికి చేరవేయడానికి భూమండలంపై తనవారు, పరులు, ఇతర ధర్మాల వారు, మతాల వారు అనే భేదాభావాలు ఉండవు. మరల ఇట్లనిరి. ప్రపంచములో ఉన్న నాయకులందరు ఈ విధమైన ప్రసంగాలు చేసినచో ఎంత బాగుండును. ఇకపై నేను జమాఅత్ అహ్మదియ్య సభ్యులతో అనుసంధానమై ఉంటాను. మస్జిద్‌ను చూచుటకు కూడ తప్పకుండా వచ్చెదను. ” వారే స్వయముగా ఇస్లాం దేవుడు ఒకరు, క్రైస్తవ దేవుడు మరొకరు అనే అభిప్రాయాన్ని వ్యక్తపర్చారు. కాని వారికి వాస్తవాన్ని తెలిపినప్పుడు నిజాన్ని తప్పకుండా స్వీకరించెదరు.

మరల మేనిజ్ చర్చికి చెందిన ఒక ప్రతినిధి కూడ మన కార్యక్రమములో పాల్గొనిరి. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ పొరుగు వారి హక్కులను గూర్చి మీరు ఎంతో స్పష్టముగా ఇస్లామీయ బోధనలను ఆధారం చేసుకొని వివరించారు. ఈ బోధనలు నాకు పూర్తిగా క్రొత్తగా , ఆశ్చర్యకరముగా అనిపించాయి. అన్యమతస్థులకు చెందిన పొరుగు వారైనను ఇంత గొప్ప స్థాయి మేరకు వారి హక్కులను చెల్లించాలని చెప్పడం నిజంగా గొప్ప విషయం. ”

మరల ఒక లాఫారమ్ నుండి వచ్చిన న్యాయవాది తమ అభిప్రాయ మును ఈ విధముగా తెల్పినారు. “అహ్మదియ్య జమాఅత్ యొక్క విశాల దృక్పథంను చూసి నేను నా కార్యాలయమునకు చెందిన వారు మొదటి నుండి ఆశ్చర్యపోయాము. కాని నేడు పొరుగు వారి హక్కులను గూర్చి, ఎవరిని పొరుగు వారంటారు వంటి అంశాలపై మీరు చేసిన ప్రసంగం పూర్తి పట్టణమే ఆ పరిధిలోకి ఒదిగిపోయింది. దీనితో మా ఆశ్చర్యం ఇంకా ఎక్కువైంది .ఈ విధముగా పట్టణవాసుల కొరకు అహ్మదియ్య జమాఅత్ చూపుతున్న సానుభూతి, మంచిచెడులు పరుదులు పూర్తిగా విశాలమైయ్యాయి. ”

మరల ఉపాధ్యాయురాలిగా పని చేయుచున్న సౌజన్ అను మరొక అతిథురాలు తమ అభిప్రాయమును ఈవిధముగా వెల్లడించిరి. “ ఈ ప్రసంగంలో అన్నింటికన్న ఎక్కువగా నాకు నచ్చిన అంశం మన మానవులందరి సృష్టికర్త ఒక్కడే, మనందరం ఒకే దేవున్ని విశ్వసిస్తున్నాము. ఈ విషయాలను మనం తప్పక గుర్తుంచుకోవాలి.”

మరల కోని అను మరొక అతిథురాలు పాల్గొన్నారు. వీరు డీగ్రోన్ పార్టీకి చెందినవారు, వీరు వేజ్‌బాదాన్ నగరం నుండి పార్లమెంట్ సభ్యురాలిగా మరియు ఇంటిగ్రేషన్ పనులను నిర్వహిస్తుంటారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. “ మీ ప్రసంగం ఎంతో ప్రోత్సాహాన్ని కల్గించునట్లుగా ఉన్నది. అహ్మదీయులందరు తమ సమాజం కొరకు ప్రయోజకులు కావాలని మీరు చేసిన ఉపోద్ఘాతం ఈ ప్రసంగంలో చాలా ముఖ్యమైనది. దీనిని నేను ఎన్నడు మరిచిపోలేను. ఈ ఉపోద్ఘాతంను కేవలం అహ్మదీయులే కాకుండా అందరు ఆచరించవలెను. ఒకవేళ ముస్లిం సమాజానికి చెందిన అన్ని వర్గాల వారు మీ అహ్మదీయుల వలే విశాల హృదయమును కల్గి యున్నచో పరస్పరం కలిసి మేలసి ఉండడంలో ఎంతో సౌకర్యముగా, సులభముగా ఉంటుంది.” ఇక్కడ నేను మీకు తెలియజేయు విషయమేమనగా మనం పరస్పరం కలసి మెలసి ఉంటాము. కాని కొందరు కొన్ని సందర్భాలలో నాగరికులుగా వ్యవహరి స్తుంటారు. అందుకే మీరు మీ బోధనలకు కట్టుబడి ఇతరులతో గౌరవముగా సంభాషించుము. ఇంటిగ్రేషన్ కోరకు కూడ ఈ మర్యాదలకు కట్టుబడి ఉంటూనే ఎంతో సులభముగా మన బోధనలను ఇతరులకు పరిచయం చేయ వచ్చును. కావున ఇకపై భయపడవలసిన అవసరం లేదు. ఇంటిగ్రేషన్ అనగా ఉన్నత విలువలను ప్రదర్శిస్తూ ఇస్లాం బోధనలను స్పష్టముగా ఇతరులకు తెలియజేయడం.

మొత్తానికి నేను ఇప్పుడు మరొక అతిథి గురించి వివరించెదను. వీరు పాఠశాలలో ఉపాధ్యాయులు. వారిట్లనిరి. “ నేను మొదటిసారిగా జమాఅత్‌ను గూర్చి తెలుసుకున్నాను. ఏర్పాట్లు కూడ చాలా బాగా ఉన్నాయి. మత సామరస్యమును పెంపొందించుకోవాలని, ఇతర మతస్థులతో, మానవ జాతిపట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించాలనే విషయాలపై ఖలీఫాగారు అధిక ప్రాముఖ్యతను కనబర్చినారు. నేటి సమాజంలో ఇవి కనుమరుగు అవుచున్నాయి. ఇతర మతస్థులు ఈ విషయంలో పూర్తిగా విస్మరిస్తున్నారు. కాని మీరు ఈ విషయానికే ప్రాధాన్యమిస్తున్నారు. కావున నేను తప్పకుండా మీ మస్జిద్‌ను సందర్శించుటకు వచ్చెదను. నా మదిలో కల్గుచున్న ప్రశ్నలన్నింటికి సమాధానములను కూడ మీ నుండి తెలుసుకొనుటకు ప్రయత్నించెదను.

అక్కడి ప్రాంతీయ డాక్టర్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “నేడు అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ప్రసంగంలో వెలుగు చూసిన బోధనలను అన్ని ధార్మిక కేంద్రాలు, అన్ని మతాల క్షేత్రాల నుండి వెలుగు చూసినచో సమాజంలో మానవ విలువలకు గౌరవం లభించును. చర్చీల వారు కూడ ఈ స్ఫూర్తిని వెల్లడించవలెను. నేటి కాలంలో తలెత్తుతున్న ప్రశ్నలకు చర్చీలవారు సమాధానాలు ఇవ్వడం లేదు. ” వీరు స్వయముగా క్రైస్తవులే. అయినా కూడ అనేక ప్రశ్నలకు చర్చీల వారు సమాధానములు ఇవ్వడం లేదని చెబుతున్నారు. “ కాని అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారు ఈ ప్రశ్నలకు ,ఆరోపణలకుఎన్నో విధాలుగా,ఎన్నో కోణాలలో సమాధాన ములిచ్చారు. నిర్భయముగా ఇస్లాం యొక్క బోధనలను వినిపించారు. అన్నింటి కన్న సంతోషకరమైన విషయమేమనగా, వారు ఇచ్చినటు వంటి ప్రతి వివరణ, విశ్లేషణ మానవ సమాజాన్ని శాంతియుత జీవనం వైపు, ప్రేమానురాగాల వైపు తీసుకెళ్ళు విధముగా గలవు. ”

మరొక అతిథురాలు హైక్ బ్రాదర్‌గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ దేవుడు ప్రపంచాన్ని పోషించువాడని, సకల లోకాల సంరక్షకుడని మీరు తెల్పినారు. ఈ విస్తారమైన భావచిత్రము నా ఆసక్తికి కారణమైనది. దేవుడు ఏకేశ్వరుడు, ఒంటరి వాడైనను అన్ని ధర్మాల వారిని, అన్ని జాతుల వారిని, మానవ జాతినంతటిని ఎలాంటి తారతమ్యాలు లేకుండా, భేదభావాలు లేకుండా పోషిస్తున్నాడనే విషయం నన్ను ఇంకా ఆశ్చర్యానికి గురి చేసింది. వివేకవంతులు, విశ్లేషకులు ఏకేశ్వర వాదంతో ఏకీభవించనిచో వారికి మరొక గత్యంతరం లేదు. సర్వశక్తులకు అధికారి, ఏకేశ్వరుడైన ఆ దేవుడిని విశ్వసించడం వారికి అనివార్యము. ఈ దైవ ఏకత్వ సందేశంను అందరి వరకు చేరవేడం అహ్మదీయుల బాధ్యత.”

మరల బాఊర్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ఇలాంటి శుభకరమైన సమావేశంలో పాల్గొనడంను నిజంగా నా అదృష్టముగా భావిస్తున్నాను. నాలో ఉన్నటు వంటి భయాందోళనలు, తప్పుడు భావాలను అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు తమ నిర్దిష్ట ప్రసంగంలో ఇస్లామీయా బోధనల నిజమైన విశ్లేషణలు, వివరణల ద్వారా దూరం చేశారు. నేడు ఈ కార్యక్రమము ద్వారా నాకు ఇస్లాం గూర్చి ఒక స్పష్టమైన అభిప్రాయం ఏర్పడింది.”

మరొక అతిథుడు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపెను: “ శాంతిని స్థాపించుటకు ఇతరులపట్ల గౌరవ మర్యాదలను పాటించాలని ప్రసంగంలో చెప్పడం చాలా గొప్ప విషయం. ఇస్లాంలో అనేక వర్గాలు ఉన్నాయనే విషయం నాకు తెలుసు కాని, ఇంతటి శాంతియుత వర్గమైన మీ జమాఅత్‌ను గూర్చి నాకు ఇప్పటి వరకు తెలియదు.”

మరల మరొక అతిథి ముఖ్తారి గారు, వీరు వేజ్‌బాదాన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్నారు. తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు. “ నేడు ముసల్మానులు ఇస్లాం యొక్క ఒక నూతన ముఖ చిత్రమును అనగా ఇస్లాం శాంతియుత ధర్మము అని ప్రపంచము ముందు ప్రవేశపెట్టుటకు ప్రయత్నిస్తున్నారని ఈ కార్యక్రమము ద్వారా స్పష్టముగా తెలుస్తుంది. ఆఫ్రీకాలో అనేక సేవా కార్య

| ఇమామ్ వాఖ్యములు | “ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
| --- | --- |

**దుఆ ఆశించువారు:** *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | “ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

**దుఆ ఆశించువారు:** *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

క్రమాలు చేస్తున్నామని ఖలీఫా గారు చెప్పడం నిజంగా చాలా ఆనందాన్ని కల్గిస్తుంది."

మరల ఫ్లుడాలో మస్జిద్ బైతుల్ హమీద్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో కూడ 330 మంది అతిథులు పాల్గొన్నారు. అక్కడి లార్డ్ మేయర్ గారు కూడ సభాప్రాంగణము వరకు వచ్చారు, కాని స్వాగతం పలికి తిరిగి వెళ్ళిపోయారు. ఇతర పట్టణాల నుండి మేయర్లు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. కౌన్సిల్ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, వివిధ పార్టీల చైర్మనులు, రౌండ్‌టేబుల్ గా పిలువబడే అక్కడి ధార్మిక కార్యనిర్వాహాక సంఘ చైర్మన్‌కూడ మన కార్యక్రమములో పాల్గొన్నారు. ఫ్లుడాలో సాధారణముగా ముసల్మానుల నుండి చాలా వరకు జాగ్రత చర్యలు తీసు కుంటారు. ఒక విధముగా తెల్పదలచినచో ముసల్మానులను వ్యతిరేకిస్తుంటారు. ఈ ప్రాంతం క్రైస్తవుల అతి పురాతన ప్రాంతంగా, పైగా తమ సాంప్రదాయాలను పాటించు నగరముగా చెప్పుకోవచ్చును. చర్చీ అధికారులు చివరికి సాంప్రధాయాన్నైన కాపాడుకోవాలని చూస్తుంటారు. కాని అక్కడి క్రైస్తవ ప్రజలు మాత్రం క్రైస్తవ ధర్మముతో చాలా దూరంగా ఉంటారు. మొత్తానికి వారిలో ఉన్నటు వంటి భయాందోళనల వలన చర్చీ ప్రతినిధులు అందరికి అందరు రాలేక పోయారు. కొందరు రాజకీయ నాయకులు రాలేదు. అదే విధముగా లార్డ్ మేయర్ కూడ మౌనంగానే కూర్చొని ఉన్నారు. నేను ఉపన్యాసం ఏమి చేయను, కేవలం ఖలీఫాగారిని ఆహ్వానించుటకు వచ్చెదనని ముందుగానే తెలుపడం జరిగింది. అక్కడి ప్రజలు వ్యతిరేకిస్తారనే భయంతో వారు మొత్తానికి వేదికపైకి రాకుండా క్రిందనే కూర్చున్నారు. ఆ కార్యక్రమానికి వచ్చిన అతిథులలో కొందరి అభిప్రాయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

హరల్డ్ గారు అను మిత్రులు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. "అందరికి ఏకాభిప్రాయమును కల్పించు అంశంపై మనమందరం ఏకం కావలెను. తద్వారా వివిధ ధర్మాల మధ్య పరస్పర ఐక్యత ఏర్పడి, అంతర్జాతీయ శాంతి స్థాపనకు బీజం పడుతుంది అని ఖలీఫాగారు తమ ప్రసంగంలో తెలిపారు. వారు తెల్పిన ఈ విధానం, కార్యాచరణను నేటి కాలపు పరిస్థితులలో తప్పక ఆచరించవలెను. ప్రపంచానికి ప్రస్థుతం ఈ విధానమే ప్రపంచానికి కావాలి." మరల ఇట్లనిరి. " ఇంతకు ముందు మనకున్నటు వంటి ఇస్లాం బోధనల అవగాహన ఇస్లాం యొక్క సరైన చిత్రమును ప్రదర్శించలేక పోయిందనే విషయాన్ని నేను తెలుసుకోగలిగాను. అందుకే నేటి ఈ సాయంకాలం నా కొరకు ఒక రూఢి అయినా, శాంతియుత సందేశమును అందించినది. ఈ రోజును నేను ఎన్నడు మరిచిపోలేను."

అక్కడి ప్రాంతీయ పాఠశాల ఉపాధ్యాయులు మన కార్యక్రమములో పాల్గొని తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: "ఈ ప్రసంగంను పాఠశాలలో విద్యార్థులకు వినిపించి దీని నుండి మీరు ఏమి తెలుసుకో గలిగారని, ఇవి ఏ మతానికి చెందిన బోధనలు? అని పిల్లలను అడిగినచో బాగుంటుంది. ఈ సాయంత్రపు స్థితిని నేను నా విద్యార్థులతో పంచుకొనుటకు మీరు నాకు ఈ ప్రసంగానికి చెందిన ఆడియో లేదా వీడియోను తప్పక ఇవ్వగలరని నేను విన్నవించు కుంటున్నాను."

ప్రక్క నగరానికి చెందిన మరొక మేయరు గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు: "అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు ఇరువైపుల నుండి వెలువడు భయాందోళనలు మరియు సంబంధాలను గూర్చి వివరించారు. అంతేగాకా సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఉన్నటు వంటి పరస్పర పోటాపోటి వాతవరణానికి గల కారణాలను కూడ విడమర్చి తెలిపారు. సమాజ శాంతి భద్రతలకు విఘాతం కల్పించుటకు కారకులైన ప్రజా ప్రతినిధులను కూడ స్పష్టమైన పదజాలంతో సూచించారు. అయినా కూడ వారు ఏ వర్గాన్నైనా, ఏ తెగనైనా, ఏ జాతినైన వారి ఆత్మాభిమానం భంగపరిచే విధముగా ఎలాంటి కఠిన పదజాలంను ఉచ్చరించలేదు. కేవలం సామూహికంగా మానవ మనవ అంతరాత్మ, అంతర్జాతీయ మానవ విలువలను గూర్చి అందరికి అహార ఆలోచనలు అనే అంశంపై ప్రసంగించారు. "

అక్కడ ఉన్నటువంటి ఒక డాక్టర్ కొహిలర్ గారు తమ అభిప్రాయ మును ఈ విధముగా తెల్పినారు: "మీరు ఎంతో విశాల హృదయాన్ని కల్గి యున్నారనే విషయం నన్ను చాలా ప్రభావితం చేసింది. మానవ విలువలను స్థాపించుటకు, ప్రజలలో ఉన్నటువంటి భయాందోళనలను దూరం చేయుటకు మీరు విశాల మనస్థత్వమును కల్గి యుండాలని, ఈ ప్రత్యేకతను తమలో అలవర్చుకోవాలని మీ ఖలీఫాగారు మిమ్ములను పదే పదే సూచిస్తున్నారు." మరల వారిట్లనిరి. " నేను కూడ మా ఆసుపత్రిలో వివిధ మతాల వారి మధ్య పరస్పర సోదరభావంను నెలకొల్పుటకు, ప్రజలకు ఆధ్యాత్మిక చింతన చేకూర్చుటకు ప్రయత్నించెదను. ఈ మనశ్శాంతి, సమారస్యతలే నేటి ఈ కార్యక్రమములో నాకు లభించాయి. ఈ కార్యక్రమములో పాల్గొను అవకాశం లభించినందుకు నేను చాలా గర్వపడుచున్నాను."

మరల బెర్లీన్‌లో నిర్వహించిన కార్యక్రమమును గూర్చి నేను మీ ముందు ప్రస్తావించెదను. అక్కడి కార్యక్రమములో ఇస్లాం మరియు ఐరోపా ఖండం, నాగరికత సాంప్రధాయల మధ్యగల ఆంతర్యాలు అనే అంశంపై ప్రసంగించాను. ఈ కార్యక్రమములో 27 మంది అసెంబ్లి సభ్యులు, విధేశి రాయభార కార్యలయము నుండి ముగ్గురు ప్రతినిధులు. వారిలో మతాలు మరియు రాజకీయాలకు చెందిన డైరెక్టర్లు పాల్గొన్నారు. 5 గురు ప్రొఫేసర్లు, వారిలో బెర్లిన్ యూనివర్సిటి ఉపకులపతి, మరియు జర్మనిలోని తూర్పు ప్రదేశంలో ఉన్న ప్రశంస పత్రము పొందిన స్టాయిన్ బాక్ గారు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వీరితో పాటు అమెరికా మరియు ఫ్రాన్స్‌కు చెందిన రాయబార కార్యాలయపు రాజకీయ అధికారులు. ప్రభుత్వానికి చెందిన అనేక మంది ప్రతినిధులు. వివిధ మతాలకు, కులాలకు, సోసైటీలకు చెందిన ప్రతినిధులు , ప్రెస్ & మీడియా ప్రతినిధులు, ఎమన్‌సిటి ఇంటర్‌నేష్నల్ సంస్థకు చెందిన ప్రతినిధులు కూడ పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యులైన అలెగ్జాండర్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు. " మీ ప్రసంగంలో శాంతి, సామరస్యతలతో కూడిన సందేశం గలదు. ఆ సందేశానికి మూలము పవిత్ర ఖుర్ఆన్ అని, మీ సిద్ధాంతాలను బలపర్చుటకు పవిత్ర ఖుర్ఆన్ మరియు ఇస్లాం స్థాపకుల ప్రవచనాలను సేకరించారని తెలుస్తుంది. ఈ అంశం క్రొత్తదైనను, నేటి కాలపు అవసరాల దృష్ట్యా చాలా ముఖ్యమైనది. కాని మీ ఖలీఫా గారు మాత్రం ఆది నుండే మానవజాతి పట్ల సానుభూతి, శాంతి సామరస్యతలతో కూడిన బోధనలతోనే ఇస్లాం ధర్మము మరియు పవిత్ర ఖుర్ఆన్ ధర్మానికి పునాదులు వేసాయని నిరూపించుటకు తమ సిద్ధాంతాలకు సహకారముగా పూరతన ఇస్లామీయ చారిత్రక ఘట్టాలను ఎంచుకోడం జరిగింది. నా దృష్టిలో ఈ ప్రసంగాన్ని చాలా విశృత స్థాయిలో అందరికి చేరువయ్యేలా చూడాలి. తద్వారా పాశ్చాత్తా దేశాలలోని ప్రజలు కూడ నిజమైన ఇస్లాం బోధనల పట్ల పూర్తి అవగాహనను కల్గి యుంటారు."

మరల నీల్ అన్నేన్ గారు దేశమైత్రి సంబంధ మంత్రివర్యులు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: " ఎంతో స్పష్టముగా, వివరముగా, తాత్విక తారతమ్యాలతో అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు ఇస్లాం, అహ్మదియ్యత్ మరియు సర్వధర్మ సమ్మేళనం అనే అంశ రూపంలో పరిచయం, సామాజిక వ్యవహారమును గూర్చి స్పష్టముగా తెలియపరిచారు. ఈ అంశాన్ని అర్థం చేసుకున్న తరువాత అహ్మదియ్య జమాఅత్ మానవ హక్కుల పరిరక్షణ కొరకు పిలుపునివ్వడం కేవలం ఒక మతానికి లేదా ఒక వర్గానికి వెన్నుదన్నుగా నిలువడం కోసం గాకుండా సామూహికముగా, అంతర్జాతీయ స్థాయిలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని నేను అర్థం చేసుకున్నాను."

మరల క్రిస్టోఫ్ స్ట్రాక్ గారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఈ విధముగా తెలిపారు. " ఇలాంటి కార్యక్రమాన్ని నేను జీవితంలో ఎన్నడు చూడలేదు. ముసల్మానులు నిర్వహించిన ఇలాంటి ఏ కార్యక్రమములో నేను పాల్గొనలేదు. ఆయా కార్యక్రమములో నెలకొన్న ఐక్యత వాతవరణం వలన ఇంతటి ప్రశాంతతను, సంపూర్ణ ఆధారాలతో ప్రసంగించిన ప్రసంగాలను ఎక్కడ చవిచూడలేదు. బాహ్యా సాంప్రదాయాలు, సాంస్కృతులు, సమాజిక అభివృద్ధిలో దాగివున్న విభేధాలను ఒకరి కన్నులు చూస్తున్నాయని తెలుసుకొని నేను చాలా ఆనందిస్తున్నాను. " మరల వారిట్లనిరి. " ఈ ప్రసంగంలో మీరు మానవ జాతిపై పడబోతున్న పరమాణు యుద్ధపు దుష్పరిణామాలను గురించి ఎంతో స్పష్టమైన పదాలతో తెలియజేస్తూనే







హెచ్చరించారు. "

మరల పార్లమెంట్ సభ్యురాలైన క్రిష్టన్ బోషల్జ్ గారు తమ అభిప్రా యమును ఈ విధముగా తెలియ పర్చిరి:" అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు నేటి పరిస్థితుల దుష్పరిణామాలను చాలా చక్కగా అధ్యాయణం చేశారు. వారి వ్యక్తిత్వం చాలా గొప్పది. కావున సమాజంలో నెలకొన్న అశాంతిని రూపుమాటకు వారు సూచించిన విధానాలే సుధీర్ఘ, శాశ్వత వైద్యముగా భావించ వలెను."

మరొక పార్లమెంట్ సభ్యురాలు జక్లిన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: "అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు తమ అంశంను అన్ని కోణాలలో ఎంతో స్పష్టముగా తెలియజేశారు. ఎలాంటి అనుమానాలకు చోటు ఇవ్వలేదు. వారి ప్రసంగపు ఒక్కొక్క పదానితో నేను ఏకీభవిస్తున్నాను. "

మరొక అతిథులు ప్రొఫేసర్ హెరిబెర్ట్ హెర్టేగారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియపరిచారు. " మీరు మీ జమాఅత్ సభ్యులను విద్యారంగంలో ప్రోత్సమించి ఇతర మతాలకు చెందిన జమాఅత్‌ల కన్న ఒక ప్రత్యేక స్థానములో నిలబెట్టినారు. ఏ జమాఅత్ ప్రజలు విద్యారంగంలో ఇంత శ్రద్దను ఆసక్తిని కనబర్చేదరో వారు నాయకత్వమును వహించదెరు గాని, మూడ నమ్మకాలను అనుసరించరు."

మరొక పార్లమెంట్ సభ్యులు ఎక్సల్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: "ఈ ప్రసంగాన్ని నేను ఇంటికి చేరుకున్న తరువాత మరల చదువుతాను, నాకు తెలిసిన వారందరి వరకు నేను ఈ సందేశమును చేరవేయుటకు ప్రయత్నించెదను. "

మరల సబీయిన్ లెడిగ్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: " నేను ఏ మతానికి చెందిన దానిని కాను. కాని ఒక ధార్మిక నాయకుడిగా అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు రాబోవు తరాల వారి భవిష్యత్తును ముందుగానే అంచనా వేస్తూ నేటి నాయకులను హెచ్చరించడం నిజానికి నా మనస్సును ప్రభావితం చేసింది. ఈ సందేశమును అందరికి అందుబాటులోకి వచ్చేటట్లు చూడాలి. తద్వారా మానవ సమాజం ఒక్కసారిగా మేల్కొనాలి. రాబోవు తరాల వారి బాధ్యతలను గూర్చి అవగాహన కూడ వారికి కలగాలి."

మరల ప్రొఫేసర్ క్రిస్టోఫ్ గుల్టామెన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేశారు. "ఈ కార్యక్రమమును నాకు చాలా బాగా నచ్చింది. ఖలీఫా గారి ప్రసంగం ద్వారా అనేక విషయాలను తెలుసుకోగలిగాను. ఈ ప్రసంగంలో చదివి వినిపించిన అనేక ఖుర్ఆన్ సూక్తులను కూడ నేను నోట్ చేసుకున్నాను. ఇప్పుడు నేను ఇంటికి వెళ్ళిన తరువాత తప్పకుండా వాటిని మరొకసారి చదివి అర్థం చేసుకొనుటకు ప్రయత్నించెదను."

మరొక క్రైస్తవ మిత్రులు తమఅభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " ఇస్లాం ధర్మము శాంతిస్థాపనకు ఇంత ప్రాముఖ్యతనిస్తుందని, దాని స్థాపనకు ఇంతగా కృషి చేస్తుందని నేను ఇప్పటి వరకు ఎక్కడ వినలేదు. అహ్మదియ్య జమాఅత్ ఇమాంగారి ప్రసంగంను నేడు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు వినడం, అదే విధముగా యూదుల మత గురువులు, ముస్లిం సమాజానికి చెందిన ఇతర వర్గాల ప్రతినిధులు కూడ ఈ కార్యక్రమములో పాల్గొనడం వంటి అంశాలు నన్ను ఆనందపరిచాయి."

మరొక మిత్రులు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు: " ఏ విధముగా శాంతిని స్థాపించగలము అనే విషయాన్ని తెలియపర్చి ప్రతి ఒక్కరికి బాధ్యతను అప్పగించడం జరిగింది. మానవులందరు ప్రేమాను రాగాలతో, శాంతి సామరస్యలతో కలసిమెలసి ఉండాలని అందరికి అర్థమయ్యే పదాలలో తెలియపర్చారు. ఇందుకు కావలసిన ముఖ్య ఆచరణ ఇతరులను గౌరవించడం. ప్రపంచంలో అన్ని వస్తువులు అందరికి సరిపడేలా ఉన్నాయి. ఒకవేళ వాటిని సరైన రీతిలో ఉపయోగించినచో వాటి ద్వారా అందరు ప్రయోజనం పొందవచ్చును."

మరొక అతిథి తమ అభిప్రాయమును ఈవిధముగా తెలియజేసిరి. "ఖలీఫాగారు అనేక విషయాల వైపు శ్రద్దను కల్పించారు, నేడు ధర్మానికి ప్రాధాన్యత నివ్వడం లేదని, మతాలను వ్యతిరేకభావాలతో చూస్తున్నారని అన్నింటి కన్న ముందు ప్రస్తావించారు." మరల వారిట్లనిరి. " ఈ విషయాన్ని క్రైస్తవులైన మేము కూడ గుర్తించాము. తరువాత ఖలీఫాగారి ప్రసంగంలో నాకు చాలా బాగా నచ్చిన అంశం విద్యాబుద్ధులు, క్రమశిక్షణలపై దృష్టి కేంద్రీకరించుట. ఈ విషయంలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అందరికి ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఎందుకనగా ప్రజలకు వారి పవిత్ర ఆధ్యాత్మిక గ్రంథాలు ఏమి బోధిస్తున్నాయో తెలిసినచో అనేక సమస్యల నుండి విపత్తుల నుండి బయటపడుటకు తగు జాగ్రతలు పాటించెదరు. కావున పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించడం, అర్థం చేసుకోవడం, ఇతరులకు అర్థమయ్యేలా తెలియ జేయడం నేటి అహ్మదీయ యువకుల బాధ్యత. ఆ తరువాత ప్రజలే ఆ బోధనలను అర్థం చేసుకొనుటకు, అందులోని వివేకాన్ని గుర్తించుటకు ప్రయత్నించదెరు. ఈ బోధనలను ఆచరించవలెను, ఈ బోధనలను అమలు చేయవలెనని తప్పకుండా గుర్తుంచుకోగలరు."

మరల ఎమన్‌సిటి ఇంటర్‌నేష్నల్ ప్రతినిధులు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " ఈ ప్రసంగం విన్న తరువాత నా మనస్సుకు చాలా సంతృప్తి లభించింది. ఖలీఫాగారు రెండవ ఖలీఫాగారిని ఆధారము చేసుకొని నాగరికత, సాంస్కృతికి చెందిన విషయాల సరైన అర్థాలను తెల్పినారు. ఈ రెండింటి కలయికలను నేటి నూతన శాస్త్రవేత్తలు స్వీకరించకుండా ఉండలేరు. ఖలీఫా గారు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను ఎంతో విడమర్చి తెల్పినారు. ఈ సూక్తులనే వాటిని ముందు వెనకాల ఉన్నటు వంటి వాక్యాలను తెలుపకుండా ఇస్లాం పట్ల విద్వేషం పెరుగునట్లు చేయుటకు ఉపయోగిస్తున్నారు."

మరొక మహిళ అతిథురాలు నాహెూండిగారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేశారు: ఈ ప్రసంగంను ఐరోపా ఖండంలో చాలా విస్తృత్తముగా ప్రచురించినచో ఇస్లాం పట్ల ఉన్న భయాందోళనలు దూరమవుతాయి. ఒకే వైపు నుండి వస్తున్న ద్వేషపూరిత ఆలోచనలను పూర్తిగా దూరమవుతాయి. "

ఆ తరువాత మస్జిద్ మహ్దీ ఆబాద్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో కూడ జర్మనికి చెందిన పార్లమెంట్ సభ్యులు, ఆ ప్రాంతపు లార్డ్ మేయర్, రాష్ట్ర శాసన సభ్యులు, రాష్ట్ర శాసన సభ డిప్యూటి స్పీకర్, చుట్టు ప్రక్క నగరాలకు చెందిన 5గురు మేయర్లు, 5గురు జిల్లా చైర్మనులు. మొత్తం ఈ కార్యక్రమములో 170 మంది పాల్గొన్నారు.

డిప్యూటి మేయర్‌గారైన ఒక మహిళ అతిథురాలు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. " నేను మా ప్రాంతానికి తిరిగి వెళ్ళి ఖలీఫాగారి ప్రసంగాన్ని అందరికి అర్థమయ్యే విధముగా ప్రచారం చేయుదును. ఇస్లాంకు వ్యతిరేకముగా ఎవరైన ఆరోపణలు చేసినచో ఖలీఫా గారి ఈ ప్రసంగం ద్వారా వారి ఆరోపణలను ఖండించుటకు ప్రయత్నించెదను. నేడు ఖలీఫాగారు కేవలం మా అతిథులతోనే గాకుండా అహ్మదీయ్య సభ్యులను ఉద్దేశించి మీరు మస్జిద్ నిర్మించినంత మాత్రమున సరిపోదు, ఈ కార్యక్రమము తరువాత గతంలో కన్న ఎక్కువ స్థాయిలో మానవజాతి సేవలో నిమగ్నం కావాలని సూచించిరి."

మరల ఎంజిలికా అను మరొక మహిళ అతిథురాలు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " ఈ ప్రసంగం ద్వారా నేను ఎన్నో విషయాలను నేర్చుకోగలిగాను. మనం ప్రతిరోజు ఇతరులతో ఏ విధముగా నడుచుకుంటున్నాము అనే విషయాన్ని పరిశీలించుకోవాలి. మనం మన మిత్రులతో పాటు ఇతరులకు కూడ సహాయంను అందించాలి."

మరొక అతిథితమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. " ఈ కార్యక్రమానికి రావడంను నేను చాలా అదృష్టముగా భావిస్తున్నాను. నాలో ఉన్నటువంటి అనేక భయాందోళనలు దూరమైయ్యాయి. మతసామరస్యంను గూర్చి ఖలీఫా గారు తెల్పిన విషయాలను అన్ని మతాల వారు పాటించుటకు తప్పకుండా ప్రయత్నించాలి. "

మరొక అతిథులు ఉల్ఫా గారు తమ అభిప్రాయమును ఈవిధముగా తెలిపారు. వీరు ప్రధానమంత్రిని సంప్రదించు కార్యాలయములో ఉద్యోగం చేస్తున్నారు. " ఖలీఫాగారు తమప్రసంగంలో అన్ని మతాల మధ్య సామరస్యం ఏర్పడునట్టి అంశాలను ప్రస్తావించారు. ఈ విషయం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. నేను ఒక క్రైస్తవుడిని. ప్రార్థనలలో, బోధనలలో మీకు మాకు వ్యత్యాసం ఉన్నప్పటికి అందరు ఏకాభిప్రాయంతో ఆమోదించదగిన అంశాలనే ఖలీఫాగారు తమ ప్రసంగంలో

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
طالب دعا: شیخ میرا، جماعت احمدیہ جگدگری گٹہ ضلع حیدرآباد (صوبہ تلنگانہ)

పేర్కొన్నారు. మనందరి దేవుడు ఒక్కడే, కేవలం ప్రార్థనల విధానమే భిన్నముగా ఉన్నాయి అనునదే నా విశ్వాసం. నెమ్మది నెమ్మదిగా దగ్గరవుతున్నాము. ”

మరొక అతిథి వెటిక్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: “ఖలీఫాగారు తమ ప్రసంగంలో మహిళల స్థానమును గూర్చి ఎంతో ఉన్నతముగా ప్రస్తావించడం జరిగింది. దీని ద్వారా ఇస్లాంలో మహిళ స్థానము, సమాజంలో మహిళలకు ఉన్నటువంటి గౌరవం రెండు తెలుస్తున్నాయి.” అల్లాహ్ తాలా వారి హృదయాలను ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను అర్థం చేసుకొనుటకు తెరుచుగాకా!, ఇస్లాంను స్వీకరించి స్వచ్ఛమైన ఏకేశ్వర వాదంను అనుసరిస్తూ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రిందికి చేర్చువారిగా చేయునుగాకా!, ఇదే వారి నిజమైన జీవితానికి పునాది. అంతేగాని వారు ఈ ప్రాపంచిక జీవన అభివృద్ధియే సర్వముగా భావిస్తున్న దానికి ఎలాంటి పూచికత్తులేదు.

మీడియాను గూర్చి కూడ కొన్ని విషయాలను ప్రస్తావించెదను. హాలెండ్‌లో రెండు చానల్స్‌ఆర్ టీ.వి నన్‌స్పీట్ మరియు యూరో టైమ్స్‌లో రిపోర్ట్ ప్రచురించడం జరిగింది. 75 వేల మంది వరకు ఈ సందేశం చేరుకుంది. బైతుల్ ఆఫియత్ అల్‌మేరాకు చెందిన రిపోర్ట్ కూడ టీ.వి చానల్‌లో ప్రసారం చేయడం జరిగింది. ఈ సందేశంను 15లక్షల మంది వరకు అందించడం జరిగింది. సోషల్ మీడియా ద్వారా కూడ వేల మంది ఈ సందేశం అందింది. హాలెండ్ పర్యటనను గూర్చి వివరాలు కూడ సుమారుగా 16 లక్షల మంది వరకు చేరుకున్నాయి. అందులో ముఖ్యముగా ఆల్మేరిఅ మస్జిద్‌ను గూర్చియే ఎక్కువగా ప్రసారం చేయడం జరిగింది. ఈ ప్రసారాలు అక్కడి జాతీయ టీ.వి చానల్స్‌లో ప్రసారం చేయడం జరిగింది.

ఫ్రాన్స్‌కు చెందిన మీడియా కూడ యూనెస్కోలో చేసిన ప్రసంగంను గూర్చి ఒక ఆర్టికల్‌ను ప్రసారం చేసింది. ఈ ఆర్టికల్‌ను వ్రాసేవారు ఈ వ్యాసం చివరలో ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ, ఖలీఫా గారు అహ్మదీయులపై జరుగుతున్న దాడులను గూర్చి ఎక్కడ ప్రస్తావించలేదని వ్రాయడం జరిగింది. మరల సెటస్ బర్గ్‌లోని మస్జిద్ మహ్దీ ప్రారంభోత్సవంను గూర్చి డి.ఎన్.ఏలో కథనాలు ప్రచురించడం జరిగింది. రేడియో చానల్‌లో రిపోర్ట్ ప్రసారం చేశారు. ఈ విధముగా మీడియేతర మాధ్యామాల ద్వారా కూడ లక్షల మంది వరకు చేరుకుంది.

అదే విధముగా జర్మన్‌లోని వేజ్‌బాదాన్, ఫ్లూడా, బెర్లిన్, మహ్దీ ఆబాద్‌లలో జరిగిన కార్యక్రమాలను గూర్చి ప్రచురించబడిన కథనాలు, చేయబడిన ప్రసారాలను లెక్కించినచో 13వార్త పత్రికలలో, 4 టీ.వి చానల్స్‌లో, ఒక రేడియో స్టేషన్‌లో మరియు వివిధ ఎలాట్రానిక్ మాధ్యమాల ద్వారా 12 కథనాలు ప్రచురించబడ్డాయి. సెక్రటరి ఖార్జా వారి నివేధిక ప్రకారం 49 మిలియన్ ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరుకుంది. అదే విధముగా రియూయూ ఆఫ్ రిలీజియన్ ద్వారా కూడ 1.5 మిలియన్ ప్రజల వరకు జమాఅత్ సందేశాన్ని అందించడం జరిగింది. నేను ముందుగా తెల్పినట్లుగా అల్లాహ్ తాలా ఈ సందేశాలను ప్రజలకు అర్థమయ్యేలా చేయునుగాకా!.

నమాజ్‌ల తరువాత నేను మౌల్వీ మహ్మూద్ అహ్మద్ ముబల్లిఘ్ సిల్‌సిలా పాల్‌ఘాట్, కెరళ ఇండియా గారి పరొక్ష జనాజ నమాజ్‌ను చదువించదెను. వీరు 54 సంవత్సరాల వయస్సులో అక్టోబర్ 15న పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

వీరి కుటుంబంలో అహ్మదియ్యత్ వీరి తండ్రిగారైన మౌల్వీ కే ముహమ్మద్ ఉలువ్వి గారి ద్వారా వచ్చింది. వీరు గతంలో అహ్మదియేతర పేరుగాంచిన ఉలమాలలో ఒకరు. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత వారు చాలా వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. వారి వలన కెరళలోని కొన్ని వేల మంది అహ్మదియ్య జమాఅత్‌లో చేరు భాగ్యమును పొందినారు. క్రీ॥శే॥ మౌల్వీ కే మహ్మూద్ అహ్మద్ గారు, తన తండ్రిగారి కోరిక మేరకు కళాశాల విద్యాభ్యాసంను వదిలివేసి జామియాలో చేరినారు. ఆ తరువాత 1988లో జామియాలో ఉత్తీర్ణత సాధించారు. క్రీ॥శే॥ వారు చాలా గొప్ప పండితులు, నిష్టాపరులు, నమాజ్‌లు, ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు, సలిపేవారు, తహాజ్జుద్ నమాజ్ సల్పువారు, దుఆలు చేయువారు, సాధారణ మనస్థత్వం గలవారు, సహనశీలురు, కృతజ్ఞత భావం గలవారు, పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలు, ఖలీఫాల పుస్తకాలను చాలా శ్రద్దతో పఠించేవారు. అరబి, ఉర్దూ, మలయాళం, తమిళం వంటి భాషలో కూడ చాలా ప్రావీణ్యత కల్గియున్నారు. వీరికి ఒక స్వంత గ్రంథాలయం గలదు. అందులో చాలా అరుదైన పుస్తకాలు గలవు.భారత దేశంలోని కెరళ, తమిళనాడు, లక్షద్వీప్, ఇతరల దేశాలలో కువైట్ లోని వివిధ ప్రాంతాలలో జమాఅత్ పరంగా సేవలంధించు భాగ్యమును పొందినారు. ఒక మంచి ప్రసంగీకుల, వాధనలు చేయువారు. 1994లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మతుల్లా గారి ఆదేశాల మేరకు వీరు గౌ॥ మౌలానా దోస్త్ ముహమ్మద్ షాహిద్ గారు మరియు హాఫిజ్ ముజఫ్ఫర్ అహ్మద్ గార్లతో కలసి జమాఅత్‌కు చెందిన ఒక తీవ్ర వ్యతిరేకితో వాధనలు చేయు అదృష్టంను కూడ పొందారు. క్రీ॥శే॥ వసియ్యత్ చేశారు, వీరి జ్ఞాపకార్థం ఇరువురు భార్యలు, ముగ్గురు కుమార్తేలు గలరు. ఇద్దరు అల్లులు అల్లాహ్ తాలా దయ వలన జీవిత సమర్పితులు.

వారి అల్లుడు ఇలా వ్రాసినారు. జామిఆ చివరి సంవత్సరల వేసవి సెలవులలో తమ తండ్రి గారి ఆదేశం మేరకు వీరు ఇంటికి వెళ్ళకుండా ఖాదియాన్‌లోనే ఉండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను అధ్యాయణం చేశారు. జామిఅ విద్యార్థుల కొరకు ఈ విషయం ఒక ఆదర్శం. భారత దేశంలోని కెరళ రాష్ట్రములో ఉన్న అహ్మదియ్య జమాఅత్‌ను పూర్తిగా రూపు మాపుటకు అహ్మదియేతర ఉలమాలు ఒక సంస్థను ప్రారంభించారు. దాని పేరే అంజుమన్ ఇషాఅతే ఇస్లాం. ఈ సంస్థ కెరళలోని అన్ని ముస్లిం ప్రాంతాలలో అహ్మదియ్యత్‌కు వ్యతిరేకముగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలపై ఆరోపణలు చేస్తూ సభలను సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు భిన్నముగా ఆయా ప్రాంతాలలోనే జమాఅత్‌కూడ సభలను సమావేశాలను వీరి ఆధ్వార్యంలోనే ఏర్పాటు చేసి ఆయా ఆరోపణలను ఖండించడం జరిగింది. 1998లో మరియు 2015లో అంజుమన్ ఇషాఅత్-ఏ- ఇస్లాంతో చారిత్రాత్మక వాదోపవాధనలు జరిగాయి. అందులో వీరికి కూడ వదించు భాగ్యము లభించింది. ఇవియేగాకుండా అహలే ఖుర్‌ఆన్ మరియు అహలే హదీస్ వారితో కూడ ఎంతో విజయవంతమైన వాధనలు జరిగాయి. క్రీ॥శే॥ వారు నమాజ్‌లను సమయానుకూలంగా సల్పేవారు, ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. చిన్న వయస్సు నుండే తహాజ్జుద్ సల్పే అలవాటు వీరికి ఉండేది. వీరి అల్లుడుగారు మరల ఇలా వ్రాసిరి. మా మామ గారు తమ బాల్యపు ఒక ఘటణను ఈ విధముగా తెల్పినారు. ఒకరోజు వీరు తహాజ్జుద్ నమాజ్ సలుపలేదు. అందుకు వీరి తండ్రి వీరిని పిలిచి కుమారుడా! నీకు మహ్మూద్ స్థానం లభించాలని నీవు కోరుకోవడం లేదా? అని ప్రశ్నించెను. ఆనాటి నుండి వారు ఈ మాటను పట్టుకొని జీవితాంతం అందుకు అనుగుణముగా ఆచరించడం ప్రారంభించారు. చివరికి అనారోగ్యముగా ఉన్న రోజులలో, బలహీన స్థితిలో ఉన్న రోజులలో కూడ తహాజ్జుద్ నమాజ్ సల్పేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలు ఉండేవి. స్వచ్ఛతతో కూడిన అనుబంధమును కల్గి ఉండేవారు, వారి శిక్షణ, బోధనల తరగతులలో అధిక సమయం ఖిలాఫత్ అంశానికే కేటాయించే వారు. ఈ అంశంపైనే అధికముగా ప్రసంగాలు చేసేవారు, ప్రసంగాల సమయంలో భావోద్వేగాలకు లోనయ్యేవారు. 2015లో ఒక మహిళ తన పిల్లలతో పాటు అహ్మదియ్యత్‌ను స్వీకరించింది. ఆ మహిళ భర్త బయటి దేశాలలో ఉండేవాడు. అతడు స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత అతనికి కూడ ప్రచారం చేసెను. ఆ సమయంలో ఖిలాఫత్‌ను విశ్వసించవలసిన అవసరం ఏమిటి? అని ప్రశ్నించెను. అందుకు వీరు ఖిలాఫత్ స్థానము, ఖిలాఫత్ ఆవశ్యకత, శుభములను గూర్చి ఉద్వేగం నిండిన స్వరంతో ప్రసంగం చేసెను. ఆ సమయంలో వారి కన్నులలో నుండి కన్నీరు కారుచుండెను. ఆ దృశ్యం ఆ అహ్మదియేతరుడిని ప్రభావితం చేసింది. ఫలితముగా మిగిలిన విషయాలన్ని వడిచి వెంటనే అతడు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించెను.

వాస్తవానికి కూడ వారు ఖిలాఫత్ సహాయకులు. అల్లాహ్ తాలా వారిపట్ల కరుణా, మృధు స్వభావంతో మసలుకొనుగాకా? వారిపిల్లలకు కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించుగాకా!.


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

(2వ పేజి తరువాత ) ఒక సత్కార్యము తరువాత గతం కన్న అధికంగా విధేయతను చూపించుచు క్షమాపణలు కోరుచు అల్లాహ్ సన్నిదిలో మిక్కిలి సత్కార్యములు ఆచరించుటకు దు:ఆలతో అతని అనుగ్రహమును యాచించువారే స్వచ్ఛమైన విశ్వాసి అని గుర్తుంచుకొనవలెను. తద్వార ఈ పరంపర కొనసాగుతు ఉండును. మరియు ఈ పరంపర యొక్క చివరి ఘట్టముకూడ విజయ ప్రధమగును.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేయునప్పుడు ఒక కుండ ఉడుకుచున్నట్లు మాకు అనిపించేది అని అనుచరులు తెలిపేవారు. తమ మనసుల సంస్కరణ వైపు దృష్టి సారించుము, ధర్మబద్ధత, పవిత్రతను కల్పించుకొనుము. మనము సత్కార్యములు చేయుచున్నామని భావించకుము. ఎందుకనగా సత్కార్యములను మించి సత్కార్యములు ఆచరించినప్పుడు కూడ అవిధేయత జనించవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: నేటి కాలపు ప్రజలు హజ్ చేసివచ్చాక వారి హృదయాలలో గతం కన్న ఎక్కువ అహంకారము, చేడులు ఎందుకు జనించుచున్నాయో అర్థం కావడం లేదు. వారు హజ్ యొక్క భావంను అర్థం చేసుకోక పోవడం వలనే వారిలో ఈ లోపాలు జనించుచున్నాయి. అంతేగాకుండ వీరు ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొందుటకు కాకుండ కేవలం హాజీలమని పిలిపించు కొనుటకు హజ్ చేయుచున్నారు. కావున వీరు గర్వపడుచున్నారు. ఈ విషయంను తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక వినోధ కథను వినిపించిరి. ఒక వృద్ధురాలు చలి కాలపు ఒక రాత్రి వేళలో స్టేషన్‌లో కూర్చొని యున్నది. ఏవరో ఒకరు ఆ వృద్ధురాలి దుప్పటిని లాక్కొనిరి. ఆమేకు చలి వేయగా దుప్పటి కప్పుకొనుటకు ప్రయత్నించగా తన దుప్పటి ఎవరో తీసుకెళ్ళినట్లు గమనించినది. వెంటనే ఆ వృద్ధురాలు ఓ హాజీ సోదరులారా! నాకు ఉన్నది ఒకటే దుప్పటి. దాని అవసరం నాకు గలదు. కావున నాకు తిరిగి ఇచ్చివేయుము అని అరవడం ప్రారంభించినది. ఆ దుప్పటిని దొంగిలించిన వ్యక్తి ఎక్కడికి వెళ్ళకుండ సమీపంలోనే కూర్చొని యున్నాడు. ఆ అరుపులకు అతడు సిగ్గుతో తలదించుకొని ఆ దుప్పటిని ఆ వృద్ధురాలికి ఇస్తు నీ దుప్పటిని దొంగిలించినది హాజియే నని ఎలా తెలుసుకున్నావని ప్రశ్నించెను. అందుకు ఆ వృద్ధురాలు ఈ కాలంలో ఇంత కఠినంగా హాజీలు కాకుండ మరేవ్వరు వ్యవహరిస్తారని సమాధానం ఇచ్చెను.

కావున మనము సత్కార్యములను కొనసాగించుచున్నామని, మనము సదుద్దేశమును కలిగియున్నామని భావించకుము. వ్యక్తి ఎంత పుణ్యమైన పని చేసినను అందులో దుష్కార్యము ఏర్పడవచ్చును. వ్యక్తి ఎంత మంచి ఉద్దేశము కలిగియున్నను అతని విశ్వాసము చెడిపోయే అవకాశమున్నది. ఎందుకనగా విశ్వాసము మన కర్మల ఫలితముగా రాదు. అల్లాహ్ తఆలా కరుణతో వచ్చును. (ఇదొక ప్రాథమిక విషయము. దీనిని గుర్తుంచుకొనుము.) మన కర్మలు ఎన్ని ఉన్నను అల్లాహ్ తఆలా కరుణ లేనిచో, అతని అనుగ్రహము లేనిచో విశ్వాసము సంపూర్ణము కాదు. కావున మీరు సదా అల్లాహ్ తఆలా కరుణపై దృష్టి సారించుము. మీ దృష్టి సదా అతని చేతుల వైపు యుండవలెను. అల్లాహ్ తఆలా ద్వారము నుండి బయటికి వచ్చిన తరువాత మరే ద్వారము నా కొరకు తెరుచుకోదని భావించినప్పుడే అల్లాహ్ తఆలా అనుగ్రహమును అతడు ఆకర్షించును. అందుకే మీ చూపు ఎల్లప్పుడు అల్లాహ్ తఆలా వైపు యుండవలెను.ఎప్పటివరకు నీవు నీ దృష్టిని అతనివైపే కేంద్రీకరించెదవో అప్పటివరకు నీవు రక్షణలో ఉండెదవు. ఎందుకనగా ఎవరి దృష్టి దేవుని వైపు కేంద్రీకృతమై ఉంటుందో అతనికి నష్టమును ఎవరు కల్గించలేరు. కాని ఎప్పుడైతే దృష్టి అల్లాహ్ తాలా నుండి ప్రక్కకు మళ్ళునో, అప్పుడు ఆ వ్యక్తి ఎన్ని సత్కార్యములు చేసిన వాడైనను, ఎంతో సదుద్దేశమును కల్గి యున్నను, అతనికి ఆశ్రయము ఎక్కడ లభించదు. అంతేగాకుండ అతను షైతాన్ ప్రక్కలో చేరెదను.( సేకరణ: ఖుత్బాతే మహమూద్ , సంపుటి 17, పుట 216-217) కావున సదా పశ్చత్తాపము. క్షమాపణ, అల్లాహ్ తఆలాతో అనుగ్రహమును కోరుచు, అతని దయను ఆశించుచు, అతన్ని ఆకర్షించుటకు ప్రయత్నించి నప్పుడే అంతము విజయవంతమగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరొక ఘటణను హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లు వినిపించిరి: హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అనుహు లేదా హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అనుహు ( నాకు సరిగా గుర్తుకు లేదు) గారి ఇంట్లో దొంగలు పడిరి, వారి ఆభరణములను దోచుకెళ్ళిరి, అందుకు వారి సేవకుడు ఒకరు అల్లాహ్ తాలా గారి ఖలీఫా గారి ఇంట్లోనే దొంగతనం చేసే దుర్మార్గుడు కూడ ఈ ప్రపంచములో ఉన్నాడా, వాడికి ఏ మాత్రం సిగ్గులేదా అని తిట్టుచుండెవాడు. ఆ సేవకుడు దొంగతనం చేసిన వారిపై వారి దొంగతనం తొందరగా బయటపడాలి, వాడు తొందరగా నాశనం కావాలి అని శాపనార్థములు పెట్టుచుండెవాడు. చివరికి అన్వేషించగా, అన్వేషించగా ఒక యూదుని వద్ద ఆ ఆభరణములను తాకట్టు పెట్టినట్లు తెలుసుకున్నారు. అప్పుడు ఆ యూదున్ని నీవద్ద దీనిని ఎవరు తాకట్టు పెట్టినారని నిలదీయగా ఆ యూదుడు శాపనార్థాలు పెట్టుచున్న ఆ సేవకుని నామమునే చెప్పెను.

కావున కేవలం నోటితో శాపనార్థాలు పెట్టడం, నోటితో కేవలం విధేయున్ని అని వాగ్దానాలు చేయడం వంటివి నిష్ప్రయోజనాలే. ఆచరణయే ముఖ్యమైనది. అలా కాకుండ కేవలం నోటితో విధేయుడనని వాగ్దానాలు చేయువారే కొన్ని సందర్భాలలో అందరికన్న పెద్ద కపటులగుదురు. ( సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 17, పుట 516)

కావున ఇది చాలా ఆలోచించుకోవలసిన అంశం. దీనివైపు ప్రత్యేక శ్రద్ధను చూపవలెయును.

అహ్మదియ్యత్‌కు శత్రువైన ఒక వ్యక్తి గురించి ప్రస్తావించుచు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మేము అహ్మదియ్యత్‌ను తొక్కి వేయుదుమని తీర్మానించినామని అతడు సవాలు విసిరెను. నీవు తొక్కి చూడుమని నేను కూడ అతనికి సమాధానము ఇవ్వవచ్చును. కాని అతనితో నేనిట్లంటిని. ఒకరిని అంతము చేయడం, చేయక పోవడం అల్లాహ్ తఆలా అధికారములో గలదు. అతడు అనగా అల్లాహ్ తఆలా అంతము చేయదలచినచో మీలోని ఎవరు ప్రయత్నించవలసిన అవసరము లేదు. అతడు స్వయముగా అంతమొందించును. కాని అతడు మమ్ములను కాపాడదలచినచో ఎవరు అంతము చేయలేరు. నేనది చేయుదును, నేనిది చేయుదునని అనే ప్రగల్భాల నుండి ధర్మబద్ధతయే రక్షించును. ధర్మబద్ధతయే మనకు సరైన సమాధానంను నేర్పును. అందువలనే హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ ( ర.అ) అతనికి ఇలా సమాధానం ఇచ్చిరి: మేము ఏమి చేయలేము. ఒకవేళ అల్లాహ్ తాలా మమ్ము కాపాడ దలచినచో మీరు మమ్ములను ఏమియు చేయలేరు. మమ్ము మీరు ఆపలేరు. నేనది చేయుదును, నేనిది చేయుదునని అనే ప్రగల్భాల నుండి ధర్మబద్ధతయే రక్షించును. కేవలం వాగ్దానాలు ఏ ప్రయోజనాన్ని చేకూర్చలేవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: ఖాదియాన్ లేదా మరొక ప్రాంతములో గత్తర వ్యాది ప్రభలినది. జనాజ సమయంలో

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 05 DEC 2019 Issue No. 49.

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

జనాజను ఎత్తుకునే వ్యక్తి ఒకరు ఇలా అనిరి, వీరే స్వయంగా మరణించుచున్నారు. గత్తర వ్యాధి ప్రభలినప్పుడు కూడ ప్రజలు తినడం, త్రాగడం వీడడం లేదు. కడుపు నిండ తినుచున్నారు. కనీసం ఇవి గత్తర ప్రభలిన రోజులని కూడ ఆలోచించడం లేదు. మమ్ము చూడుము, మేము ఎంత అల్పహారమును తీసుకొనుచున్నామో, కేవలం ఒకే ఒక చపాతిని భుజించుచున్నాము, కాని ఈ దుర్మార్గులు బలవంతముగా లోనికి నెట్టుచు తినుచున్నారు. గత్తర వ్యాధి సోకగానే మరణించుచున్నారు అని అనేవాడు. మరుసటి రోజు మరో జనాజ రావడంతో ప్రక్కన ఉండేవారు రోజు అతని మాటలు వినలేక విసుగు చెందేవారు. కావున వారిలో ఒక వ్యక్తి ఈ జనాజకు చెందిన వ్యక్తి ఎలా ఉన్నాడని ప్రశ్నించగా, జనాజను మోయువారిలో ఒకరు ఈ వ్యక్తి అల్పహారము తీసుకునే వ్యక్తి వలే ఉన్నాడు అని సమాధానం ఇచ్చెను. కావున మేము అది చేస్తాము, మేము ఇది చేస్తాము అని అనవసరపు సవాల్లు విసరడం ఏం ప్రయోజనాన్ని ఇస్తుంది. కాని అల్లాహ్ తాలా మాకు ఏమి చెబుతే మేము కూడ ఫలాన జరుగుతుందని చేబుతాము. అల్లాహ్ తాలా చెప్పినవన్ని దాచిపెట్టడం దానత్వం అనబడదు. అల్లాహ్ తఆలా ఇట్లనెను. کَتَبَ اللّٰہُ لَاَغۡلِبَنَّ اَنَا وَرُسُلِیۡ అనగా నేను, నా ప్రవక్తలు జయింతుమని అల్లాహ్ తఆలా వ్రాసిపెట్టెను. ఒకవేళ ఇప్పుడు ఎవరైన మేము మిమ్ములను తొక్కివేయుదుమని అన్నచో, అది నా శక్తికి సంబంధించిన విషయమైనచో నేను ఏమియు చేయలేను. కాని పైన తెల్పిన అల్లాహ్ ఆదేశము అహ్మదియ్యత్‌కు కూడ వర్తించినచో మమ్ములను ఏవరు ఏమి చేయలేరు. అహ్మదియ్యత్ తప్పకుండ ఒకరోజు విజయమును సాధించును. ఇన్షా అల్లాహ్. ( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 343) మన ప్రాణముల కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా వాగ్దానమములపై మనకు నమ్మకము గలదు. అహ్మదియ్యత్ తప్పక విజయము సాధించును. ఈ విజయము మన జీవితములో రావచ్చును లేదా తరువాత వచ్చును. కాని మనసంతానం ఈ విజయమును తిలకించుటకు, మనము ఈ విజయములో భాగస్వాములగుటకు నిష్టాపరతపై నిలబడవలసిన అవసరమున్నది.

దు:ఆలు ఏవిధముగా చేయాలి, అహ్మదీయులకు ఎదురవుతున్న ఈ కష్టాలనుండి ఏవిధముగా బయట పడాలి అనే అంశాలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన విధాలను గుర్తు చేస్తు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా సెలవిచ్చిరి: ఒక తల్లి తన బిడ్డపై చూపించు ప్రేమయే ఈ ప్రపంచములో స్వచ్ఛమైన ప్రేమకు ఉదాహరణగా మనము గుర్తించవచ్చును, లేదా తల్లికి తన కుమారుడిపై గల ప్రేమను ఉదాహరణగా చెప్పుకోవచ్చును. కొన్ని సమయాలలో తల్లి ఎదలో పాలు ఉండవు, కాని పిల్లవాడు గుక్కపెట్టి ఏడవడం వలన ఎదలోకి పాలు వచ్చును. ఏ విధముగానైతే పిల్లవాడు ఏడవకుండ తల్లి ఎదలో పాలు రావో, అదే విధముగా అల్లాహ్ తాలా తన అనుగ్రహమును భక్తుని ఆర్తనాధలతో ముడిపెట్టి యున్నాడు. భక్తుడు ఆర్తనాధాలు మొదలు పెట్టగానే భగవంతుని అనుగ్రహములు కురవడం మొదలవును. అందుకే నేను తెల్పినట్లు మన నుంచి పూర్తిగా చివరి వరకు ప్రయత్నములు కొనసాగుచుండ వలెను. కాని కపటుల ప్రయత్నములు కాకూడదు. మన ప్రయత్నముల తదపరి మనకు సాధ్యమైనంత వరకు దు:ఆల ద్వారా చివరి వరకు ప్రయత్నములు కొనసాగించవలెను.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ ( ర.అ) ఆ కాలంలో కూడ 7 ఉపవాసములు ఉండమని మరియు దు:ఆలు చేయమని ప్రోత్సహించిరి. కొన్ని సం॥ల క్రితం జమాఅత్ సభ్యులకు ఉపవాసములు ఉండవలెనని నేను కూడ చెప్పితిని. ( ఖుత్బాతే మస్రూర్ సంపుటి9, పుట 501– 502)

దీనిని ఆచరించువారు జమాఅత్‌లో ఇప్పటికి కొందరున్నారు. కనీసం మనమిప్పుడు 40 ఉపవాసములు వారానికొకటి చొప్పున అనగా ప్రత్యేకముగా 40 వారాల వరకు ఉపవాసము ఉండవలెను. దుఆలు చేయుము, నఫిల్ నమాజులు చదువుము, దానములు చేయుము, ఎందుకనగా జమాఅత్‌లలో కొనసాగుచున్న స్థితులను బట్టి కొన్ని చోట్ల చాలా కఠినత్వము వచ్చుచున్నది. ఏవిధముగా పిల్లవాడు రోధించినప్పుడు తల్లి ఛాతిలో పాలు వచ్చినట్లే మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించినపుడు ఆకాశము నుండి మన పోషకుని సహాయము అవతరించును. ఇన్షాఅల్లాహ్. మన మార్గములో గల అవరోధములు, కష్టములు దూరమగును. గతములో కూడ దూరమైనవి, ఇప్పుడు కూడ ఇన్షాఅల్లాహ్ దూరమగును.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. కొన్ని కష్టములను దూరము చేయుట మన పరిధిలో యుండదు. మనము శత్రువు నాలుకను మూయలేము. అతని కలమును నిలువరించలేము. వారి నాలుక, కలము నుండి వెలువడే దానిని వినే, చదివే సాహసము మనము చేయలేము. ( నేడు మనము చూస్తున్నట్లుగా పాకిస్థాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి వ్యతిరేకంగా చాలా దారుణమైన పదజాలంతో గోడ పత్రాలు అంటించుచున్నారు. ఆంగ్లేయుల అధికారంలో కూడ అధికారులకు ఈ విషయంను గూర్చి పిర్యాదు చేయడమైనది. కాని వారు విని కూడ విననట్లే ప్రవర్తించేవారు, చెవిటి వారి వలే వినేవారు) హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: ఆ దారుణమైన పదజాలంనే ఆ కాలంలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల ఉపయోగించేవారు. ఒకవేళ ఆ పదజాలంను మరే ఇతరులకు ఉపయోగించిన దేశమంతయు మంటలు రాజుకొనేవి. అలాంటివి పదే పదే వారు ఆ పదజాలంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల ఉపయోగించే వారు. అయిన కూడ వారికి వ్యతిరేకంగా ఏనాడు కూడ చట్టపరమైన చర్యలు తీసుకోలేదు. ( ఆ కాలపు విషయం ఇది) అంతేగాకుండ కొందరు అధికారులే అహ్మదీయులకు వ్యతిరేకంగా ఏమి చేసిన ఎలాంటి చర్యలు తీసుకోబడవని, కావున మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని నమ్మకంను కల్గించినట్లు కూడ నాకు తెలిసినది.

( సేకరణః ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 152–153)

గతంలోకూడ ఇలాంటి నడవడే ఎదురైనది. అయినను అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ప్రతి ఆటంకమునకు ఫలితముగా జమాఅత్ అభివృద్ధి చెందినది. ఇది ఆ కాలం నాటి ప్రభుత్వ విధానం, ఆనాడు ఎలాంటి చట్టాలు చేయబడలేదు. కాని పాకిస్తాన్‌లో అహ్మదీయులకు వ్యతిరేకంగా చట్టము గలదు. వ్యతిరేకులకు ఆ చట్టము సహకరించును, వ్యతిరేకులు తలచినది చేయుదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వ్యతిరేకంగా నోటికి వచ్చినట్లు దూషింతురు. అహ్మదీయులను హింసలకు గురిచేయుదురు. న్యాయస్థానములు కూడ ఇప్పుడు చిన్న చిన్న విషయములపై శిక్షించుటకు కంకణం కట్టుకొన్నవి. కావున మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో అధికముగా రోధించవలసిన అవసరమున్నది. ప్రత్యేకముగా పాకిస్తాన్ అహ్మదీయులు గతము కంటే అధికముగా ఇటువైపు దృష్టి సారించవలెను. విధేయతతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుము. నవాఫిల్ చదువుచు దానములు చేయుము, ఉపవాసములుండుము. దుఆలు చేయుచు అల్లాహ్ తఆలా కరుణను ఉప్పొంగించనిచో మనకు మరో మార్గము లేదు. ఎక్కడెక్కడ అహ్మదీయులపై ఈ హింసలు జరుగుచున్నవో, ఏ ఏ దేశములలో, ఏ ఏ ప్రాంతములలో ఈ హింసలు జరుగుచున్నవో అక్కడి అహ్మదీయులకు అల్లాహ్ తఆలా ఇటువంటి దుఆలు చేయు అనుగ్రహమిచ్చు గాక! అవి అల్లాహ్ తఆలా సింహాసనమును కదిలించుగాక! ఇతర అహ్మదీయులు కూడ జమాఅత్ ప్రగతి, హింసల నుండి మోక్షము పొందుటకు దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధ వహించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! (ఆమీన్)

❋❋❋❋❋❋

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz